



1976 - 2007
31
సంవత్సరాలుగా దేవుని అపార కృపలో

# స్పందన

ఆధ్యాత్మిక మాస పత్రిక

*The largest circulated Telugu Spiritual monthly since 31 years*

ఆగస్టు 2007 | సంపుటి 31 | సంచిక 8

| | |
|---|---|
| వ్యవస్థాపక, ప్రధాన సంపాదకులు | : ఆచార్య ఆరార్కే మూర్తి |
| ప్రచురణకర్త, సంపాదకులు | : డా॥ దేవసహాయం దండల |
| గౌరవ సంపాదకులు | : డా॥ జ్ఞాన భాస్కర్ |
| సంపాదకవర్గం | : బ్రదర్ జి. దేవరాజు, బ్రదర్ కె. పరమానందం, బ్రదర్ ఎన్. దేవానంద్, రెవ. కె.జాన్‌మోజెస్, శ్రీమతి ఎన్. లిల్లీ భాస్కర్, బ్రదర్ ఆర్. భూషణం |
| సహాయ సంపాదకులు | : బ్రదర్ డి. ఎఫ్రాయిం, బ్రదర్ డేవిడ్ అబ్రహాం |

## ఈ సంచికలో...

మూడు దశలు
స్వాతంత్ర్యం మా జన్మహక్కు
బంగారు పతకము
నవ్వండి ప్లీజ్
What do we do with our Freedom?
అడిగారు కాబట్టి
స్వాతంత్ర్య ఫలము
నా ప్రభువే నా వెలుగు
బైబిలు సిద్ధాంత సత్యాలు
ప్రార్థనా వేదిక
గళ్ల నుడి కట్టు

## చందా వివరాలు

| | స్వదేశంలో | విదేశాలకు |
|---|---|---|
| 1 సంవత్సరం | రూ. 100 | $ 20 |
| జీవిత సభ్యత్వం | రూ. 1000 | $150 |
| పోషక సభ్యత్వం | రూ. 100 (ప్రతినెల) | $ 20 |


పత్రిక చందాకు మించి పరిచర్య అభివృద్ధి కోసం కానుకలు పంపుచున్న చందాదారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు, స్పందన పరిచర్య నిమిత్తం మీరు పంపే కానుకలు, చెక్కులు, డ్రాఫ్టులు, ఎం.ఓ.లు, స్పందన SPANDANA పేరు మీద ఈ క్రింది అడ్రస్‌కు పంపాలి.

స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక
పోస్టు బాక్స్: 415, గార్లపాటివారి వీధి, దుర్గాగ్రహారం, విజయవాడ - 520 002
ఫోన్స్ : 0866 - 2456547 E-mail: read_spandana@yahoo.com
Founder & Chief Editor : **Acharya R.R.K.Murthy**
Printed, Published and owned by **DEVASAHAYAM DANDALA**
Printed at **Bhavana Offset Printers** for Spandana Graphics,
published from # 30-3-13, Durga Agraharam, Vijayawada - 2.

స్వాతంత్ర్యదినోత్సవ సంచిక



# స్పందన - ప్రతి స్పందన



**పవిత్రతలో ఆనందము :**

స్పందన మాసపత్రిక క్రమముగా వచ్చుచున్నది. మీరు వ్రాసిన పవిత్రతలో ఆనందము !చాలా బాగున్నది. మేము కూడా ఆ ఆనందాన్ని ఈ వృద్ధాప్యములో అనుభవించుచున్నాము. దేవుడిచ్చిన 70 సం॥ అధికబలములో 80 సం॥లలో జీవించుచున్నాము. దేవునికి స్తోత్రం. మా కుమారుని ఆర్థిక సమస్యల కొరకు ప్రార్థించగలరు.

**– టి. సువర్ణరాజరత్నం, కడప**

**ఆధ్యాత్మిక ధ్యానములు :**

2007 జూలై నెల స్పందన అందినది. అందలి ఆధ్యాత్మిక ధ్యానములు ఆశీర్వాదకరముగానున్నవి. గళ్ళనుడికట్టు బైబిలు చదువుటకు ఉపయోగపడుచున్నది. పత్రిక మా జీవితాలకు వెలుగుగాను, నిత్యజీవితములో మాకు ఆశీర్వాదముగా ఉంటున్నది. మా కొరకు ప్రార్థించండి.

**–జె.ప్రసాదరావు,గోకవరం మం॥**

**బెస్ట్ కాంప్లిమెంట్ కాపి :**

అయ్యా,మీరు పంపిన బెస్ట్ కాంప్లిమెంట్ కాపి అందినది. ''మనలోమాట''లో ఎంతో విశేషమైనసత్యాలు వెల్లడిచేసినారు. ఆచార్య ఆరార్కే గారి ప్రసంగం– "పరదేశి" ఎంతో వివరణ నిచ్చింది. మీ కలం నుండి జాలువారిన "పవిత్రతలో ఆనందము'' వ్యాసమునకు హృదయము స్పందించింది. భక్తసింగ్‌గారి జీవితానుభవసాక్ష్యాలు. శ్రమ– ఆశీర్వాదము ఇంకా వివరణ పెంచితే బావుంటుంది. బైబిలు సిద్ధాంత సత్యములు– క్రీస్తు పరిశుద్ధుల యోగ్యమైన నడత చాలా బాగుంది. శ్రీమతి గ్రేస్‌విజయ గారి క్షమాపణ ఛలోక్తితో కూడిన వివరణ బాగుంది. నేను సేవ చేయుచున్నాను. మా కుటుంబము కొరకు ప్రార్థించండి.

**–ఐ. జెర్మయ్య, ఖమ్మం**

**ఆధ్యాత్మికమేలులు :**

మీరు పంపుచున్న స్పందన పత్రిక చదివి ఆధ్యాత్మికంగా మేలులు పొందుచున్నాము. క్విజ్ కూడా పూర్తిచేసి పంపుచున్నాము. అందువలన బైబిలు స్టడి చేయగలుగుచున్నాము.

**– కె. విమలమ్మ,విజయనగరం జిల్లా**

**నడిపిస్తున్నది :**

స్పందన మమ్మును ఆదరణ కలిగిస్తూ, ధైర్యాన్ని ఆధ్యాత్మిక నడిపింపును కలిగిస్తున్నాయి..

**– డి. కాంతమ్మ, బొమ్మూరు**





సంపాదకీయం

# స్వతంత్రులు

స్పందన పాఠకులకు స్వాతంత్ర దిన శుభాకాంక్షలు. ఆగస్టు పదిహేను భారతజాతికి పర్వదినం. మనకు సిద్ధించిన స్వాతంత్ర ప్రతిపత్తి చరిత్రలో భాగమై, అంతర్జాతీయ రాజకీయాలలో వన్నె, వాసీ సంతరించుకున్నది.

మన భారత జాతికి మంచి నాగరికతా చరిత్ర వుంది. గొప్ప సంస్కృతి వుంది. భారతీయులు అన్ని రంగాలలో ఇతర జాతులకేమీ తీసిపోరు. మానవతా చరిత్రకు దేవుడైన యేసు ప్రభువు వేలి కదలిక చొప్పున భారత జాతి వివిధ ఘట్టాలను దాటి నేటి వరకు నడిచి వొచ్చింది. భారత దేశాన్ని బ్రిటీషు చక్రవర్తులు పరిపాలించారు. ఫలితం, ఏది ఎలా వున్నా భారత దేశం సంఘటితమై జాతీయతను పుణికి పుచ్చుకున్నది. భారత రాజ్యాంగం రూపొందించింది. స్వాతంత్ర్యమైతే వొచ్చింది గాని దాన్ని నిర్వహించు కోవటం కష్టతరమైన వుద్యమమై కూచుంది. బీదతనం పోలేదు. రాజ్యాంగ చట్టం అక్షరం అమలులో వుంది గాని ఆత్మ అంతరించే సూచనలు కానవస్తున్నాయి. దేశంలో మూడింట రెండు వంతులు జనభా నిరక్షరాస్యులు. అయితే దేవుడు సింహాసనాసీనుడు. కొరేషును దేవుడు అభిషేకించాడు. నా సేవకుడైన నెబుకద్నెజరు అని దేవుడు అన్యరాజును గురించి వుద్ఘాటించాడు. రాజ్యాలు పరిపాలకులు ఆయనచేతిలో వున్నారు. మన దేశం పట్లా, దేశ పాలకుల పట్లా ఆయనకు శ్రద్ధాసక్తులున్నాయి. సాంఘిక న్యాయం, ఆర్థిక పురోగతి ఈ రెండు సరి సమానంగా వర్ధిల్లాలని, మన స్వాతంత్ర్యం సర్వతో ముఖమై విలసిల్లాలని నైతిక భ్రష్టత్వం నుండి దేవుడు మన జాతిని కాపాడాలని, ప్రతి విశ్వాసి ప్రార్థించాలి.

ఈ రోజున క్రైస్తవ సంఘం తన భారత జాతికి ప్రవక్త భూమిక నిర్వహించాలి. క్రైస్తవ ప్రజల దేశ ప్రేమకిది పరీక్ష సమయం. భారతీయ జాడ్యం మొకటి వుంది. దాని పేరు "ఏర్పాటు జ్వరం" కులాలతో, మతాలతో, రాజకీయాలతో చిన్న చిన్న ఖండికలైన దేశాన్ని, ఏకం చేయగలవాడు యేసు ప్రభువే! క్రీస్తునందు మానవ ప్రేమలు వర్ధిల్లుతాయి. ప్రభువు చెప్పినట్లు – **"మీరు నా శిష్యులైతే సత్యాన్ని గ్రహిస్తారు. ఆ సత్యమే మిమ్మును స్వతంత్రులను చేస్తుంది." యోహాను 8:32.** దైవాశీస్సులు!

క్రీస్తునందు

**మీ ఆరార్కే**



## మనలో మాట!



క్రీస్తునందు ప్రియ పాఠకులకు,

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ఆగస్టు మాసంలో మరో మారు మిమ్మును ఈ చిన్న స్పందన పత్రిక ద్వారా కలుసుకునే కృపను బట్టి దేవునికి స్తోత్రాలు. ప్రతి నెలా మిమ్ములను కలుసుకుని మీతో ముచ్చటించే ఈ అవకాశాన్ని మీరు కలిగించినందుకు మీకు మా ప్రత్యేక వందనాలు.

దేవుణ్ని మనం తండ్రిగా తెలుసుకున్నపుడు, ఆయనతో మన సంబంధము మతానికి మించి వ్యక్తిగత బంధం అవుతుంది. ఓ విశ్వాసిగా నీవు దేవుని బిడ్డవు ఆయన కుటుంబంలోని భాగము. యేసుక్రీస్తును నీవు అంగీకరించావు గనుక నీకు తండ్రితో సంబంధం లభించింది. దేవుడు తన ప్రేమతో, దయతో, దీవెనలతో నిన్ను నింపాలని కోరుతున్నాడు.

**1) దేవుడు తన బిడ్డలతో సన్నిహిత సంబంధం కలిగియుండాలని కోరుతున్నాడు.**

మనము దేవుని సృష్టి అయినా, ఆయన పిల్లలము కాదు. నీవు ఎప్పుడయితే మారుమనసు అనుభవాన్ని కలిగియుంటావో అప్పుడే నీవు దేవుని బిడ్డవు. అవిశ్వాసులకు దేవుడు తండ్రి కాదు. యోహాను 8.44. దేవుని కుటుంబంలో నీవెప్పుడైతే భాగమవుతావో అప్పుడే దేవుడు నీకు తండ్రి. ఎఫెసి 3.14,15.

**2) నీ పరలోకపు తండ్రికి నీ అవసరతలన్నీ తెలుసు, వాటినన్నిటిని ఆయన తీర్చాలని కోరుతున్నాడు. మత్తయి 6. 25-34.**

నీవు అడుగక మునుపే నీ అక్కరలు దేవునికి తెలుసు. 6.8,9. నీ సంతోషము సంపూర్ణము కావటానికి నీ ప్రార్ధనలకు దేవుడు జవాబివ్వాలని కోరుతున్నాడు. యోహాను 16.23. తండ్రియైన దేవునికి ఆయన వాక్యానికి అనుగుణంగా, యేసు నామములో నీవెపుడు ప్రార్ధిస్తావో, ఆయన నీ ప్రార్ధనలకు జవాబిస్తాడు. నీ అవసరతలు ఎలా తీర్చబడతాయో అని నీవు విచారించవద్దు. నీ అవసరతలను దేవుడు తీర్చటానికి అవకాశమివ్వు. దేవుడు నీ అవసరత తీరుస్తాడు అనే విశ్వాసాన్ని కలిగియుండు. నీ స్వంత మార్గాలు, తలంపులు కాకుండా ముందుగా దేవుని వద్దకు వెళ్లు.





**3) నీవు దేవుని కుమారుడయిన యేసు క్రీస్తును ప్రేమించి, అంగీకరించావు గనుక నిన్ను దేవుడు ప్రేమిస్తున్నాడు. యోహాను 16.27.**

తండ్రి ప్రేమను స్వీకరించటానికి నీవేదో చేయాల్సిన అవసరత లేదు. దేవుణ్ని నీవు తండ్రిగా గుర్తించినపుడు మతం నుండి సంబంధం లోనికి వస్తావు.

**4) దేవుని వాక్యాని బట్టి నీవు తండ్రితో సన్నిహిత సంబంధాన్ని కలిగియుంటా వు .**

తన వాక్యము ద్వారా దేవుడు తననుతాను నీకు తెలియజేసుకుంటాడు. నీ ఫీలింగ్స్‌ను బట్టి నీవు దేవుణ్ని తెలుసుకోలేవు ఎందుకంటే నీ ఫీలింగ్స్ మారుతూఉంటాయి. నీ అనుదిన జీవితంలో దేవుడితో కలిసిపోవటం నేర్చుకోవాలి. ప్రతిరోజు దేవుని వాక్యాన్ని ధ్యానించు.

**5) ఆయన ఆజ్ఞలను నెరవేరుస్తూ నీ పరలోకపు తండ్రి యెడల నీకున్న ప్రేమను తెలియజేయాలి. యోహాను 14.21-23.**

దేవుని వాక్యం ఆజ్ఞాపిస్తోంది గనుక ఇతరులతో ప్రేమగా నడవాలి. యోహాను 13.34. నీవు దేవుణ్ని ప్రేమిస్తే ఇతరులనూ ప్రేమిస్తావు. రోమా 13.10

**6) తండ్రికి నీకు మధ్యవర్తి యేసుక్రీస్తు.**

తండ్రి తనకుమారుడు యేసును ఎంతగా ప్రేమిస్తున్నాడో నిన్ను అంతగా ప్రేమిస్తున్నాడు. యోహాను 17.23.

**7) నిన్ను దేవుడు ప్రేమిస్తున్నాడు గనుక నీవు ఆయన్ను అడిగేవన్నీ ఇస్తాడు. మత్తయి 7.11**

నీవు యేసును ప్రేమించినపుడు తండ్రి నిన్ను ప్రేమిస్తాడు. 16.27. నిన్ను ఒంటరిగా, అనాథగా ఎన్నడూ నీ తండ్రి విడువడు. 16.32. నిన్ను గురించి దేవుడు జాగ్రత్త కలిగియుంటాడు. 1 పేతురు 5.7. నీ ప్రతి అవసరత తీరుస్తూ దేవుడు నిన్ను ప్రేమిస్తాడు. నిన్ను బలపరచే క్రీస్తునందు నీవు సమస్తాన్ని చేయగలవు. ఫిలిప్పీ 4.13. దేవుడు నీ పక్షమున ఉన్నాడు. రోమా 8.31. అలాంటి విశ్వాసాన్ని నీవు ఎల్లపుడూ కలిగియుండాలి. దేవుడే నీ జీవితానికి బలము. కీర్తన 27.1. దేవుడు నిన్నెపుడూ విడువడు గనుక ఆయన్ను సమీపించేటపుడు ధైర్యంతో ఉండు. హెబ్రీ 13. 5, 6. దేవుడు నిన్ను నడిపిస్తాడు, తోడైయుంటాడు, నీ ప్రతిఅవసరత తీరుస్తాడు. కీర్తన 23.

ఈ 7 విషయాలను మీరు మీ డైరీలోనో, లేదా ప్రాముఖ్యమైన స్థలంలో వ్రాసుకుని ధ్యానించండి. ఈ వాక్య భాగాలను కంఠతా చేయండి. అద్భుతాలు, దేవుని దీవెనలు మీరు సమృఅనుభవిస్తారు. దైవాశీస్సులు.

క్రీస్తునందు మీ సోదరుడు **దేవ**






**మార్కు సువార్త 4:26-29**

**ప్రభువు గొప్ప ఉపమాన మొకటి ప్రబోధించాడు. ఇది దేవుని రాజ్యాన్ని గురించి దివ్య ప్రబోధం. దేవుని ప్రభుత్వాన్ని గురించి ప్రవచనాత్మక సందేశం. ఈ ఉపమానాన్ని ముందు చదవండి.**

ఒకడు భూమిలో విత్తనాలు చల్లి రాత్రిం బగళ్ళు నిద్రపోతూ, మేలుకొంటూ వుంటే వానికి తెలియని రీతిగా ఆ విత్తనం మొలిచి పెరిగినట్లే దేవుని రాజ్యం ఉంది. మొదట మొలకను, తరువాత వెన్నును, అటు తరువాత వెన్నులో ముదురు గింజలను భూమి తనంతట తానే పుట్టిస్తుంది. పంట పండినప్పుడు కోతకాలం వచ్చిందని సేద్యగాడు వెంటనే కొడవలి పెట్టి కోస్తాడు. ఇదీ ఉపమానం.

ఈ ఉపమానానికి ఏం పేరు పెట్టాలో తోచదు. ఇది మార్మికమైన ఉపదేశం. దేవుని రాజ్యం అభివృద్ధిలో ఐదు దశలు, ఇందులో మనం గుర్తుపట్టాలి. దేవుని రాజ్యంలోని ఐదుదశలు అని దీని శీర్షికను నిర్ణయిస్తున్నాను. ఈ ఐదు దేవుని రాజ్య భావనలోని పరిపూర్ణతలో పురోగతి దశలని చెప్పవచ్చు. అయితే మొదటి మూడు దశలు యిప్పటి వరకూ నడిచిన చరిత్ర. తరువాత రెండూ సమీప భవిష్యత్తుకు చెందినది.

## ఐదు స్థితులు!

యేసు స్వయంగా చేసిన ప్రబోధమిది. ఆయన మాటలు చెవులుంటే వినాలి. ఆయన మాటలు విని గ్రైకొనే వారు ధన్యులు. 1 మొలక 2. వెన్ను 3. ముదిరిన గింజ 4. సంపూర్ణమైన గింజ 5. పంటకోత అవి ఐదు దశలు. ఐదు స్థితులు.

ఈ విత్తనం వేసింది ఎవరో మనిషి, మామూలు మనిషి. ఇతడు క్రీస్తుకాడు. క్రీస్తయితే ఆ విత్తనం మొలకెత్తటం ఆయనకు తెలియదా? ఆ వ్యక్తి విత్తనం వేసి తన దైనందిన కార్యక్రమాలలో మునిగి పొయ్యాడు. విత్తబడిన వాక్యాన్ని గురించి అతడు చేసింది చేయగలిగింది ఏమీలేదు.





అంచేత ఈ విత్తనం వేసినవాడు యేసుక్రీస్తు కాదని తేలింది. యిశ్రాయేలును కాపాడు వాడు కునుకడు, నిద్రపోడు. కీర్తనలు 121:4, 1కొరింథి 15:38 లో చెప్పబడినట్లు "దేవుడే తన చిత్త ప్రకారం నీవు విత్తిన దానికి శరీరమిస్తాడు. ప్రతి విత్తనానికి దాని శరీరమిస్తున్నాడు." ఈ కారణాన్ని బట్టి విత్తిన వాడు యేసుక్రీస్తు కాదని తెలుసుకోవాలి.

భూమి మొక్కను పుట్టించటం మానవుడి తెలివికాదు. అది మానవాతీత క్రియ. అలాగే దేవుని రాజ్యం వొచ్చి తీరుతుంది. మనుష్యుల యిచ్ఛకాదు. మనుష్యుల శక్తి యుక్తులు కాదు. దేవుడే క్రీస్తును రాజుగా నియమించాడు. కీర్తనలు 67:3. భూమి మీదనున్న జనాలను యేసే ఏలుతాడు. దేవుని రాజ్యం వచ్చేది దేవుడిని బట్టే. యెషయా 61:11లో చెప్పినట్లు భూమి మొలకను మొలిపించేటట్లు తోటలో విత్తబడినవాటిని అది మొలిపించేటట్లు నిశ్చయంగా సమస్తజనాల యెదుట ప్రభువైన యెహోవా నీతిని, స్తోత్రాన్ని ఉజ్జీవింప చేస్తాడు.

## దేవుని జోక్యం!

మొదట మొక్క మొలుస్తుంది. యేసు పునరుత్థానంలో దేవుని రాజ్యం మొలక రూపంలో కనిపించింది. మనుషులు చేయాలనుకున్నదంతా చేశారు. అయితే మనుషులు చేసిందానితో దేవుడు జోక్యం కలిగించుకొని, దాని పర్యవసానాన్ని మార్చాడు. దేవుని సార్వభౌమత్వం యేసు పునరుత్థానంతో ప్రప్రథమంగా అంకుర దశలో కనిపించింది. ఇదేమిటో ప్రజలకు అర్థంకాక, అ.కా 2:12 లో ప్రశ్నించారు. విభ్రాంతి చెంది, వారెటూ తోచక ఇదేమై ఉండవచ్చు? అని ఒకరితో వారు తర్కించుకున్నారు.

ఆ తరువాత వెన్ను. అప్పుడు గింజలను చూచాయగ గుర్తు పట్టడానికి వీలవుతుంది. అపో॥కార్యములలో ఈ దశను విస్పష్టంగా చూడవచ్చు. యోవేలు 2:16 లో ఈ గుర్తింపు వొచ్చేసింది. అయితే ఇది సంపూర్ణం కాదు. వెన్నులోని గింజల్ను చూడవచ్చు. 1 కొరింథి 13:10 "మనం కొంతమటుకు ఎరుగుదుము, కొంతమటుకే ప్రవచిస్తున్నాము. పూర్ణమైనది వొచ్చినపుడు పూర్ణము కానిది నిరర్థకమవుతుంది." దేవుని రాజ్యానికి అపోస్తలుల కార్యములు గ్రంథకాలము మొక్క దశ, వెన్నుదశ అని చెప్పవచ్చు. ఒక స్థితినుంచి మరోస్థితికి ఈ ప్రత్యక్షం సహజముగా కొనసాగుతుంది.

ఈ రెండు దశలూ దాటిన తరువాత వెన్నులో ముదిరిన గింజలు కనిపిస్తాయి. గింజలన్నీ ముదిరాయిగాని, ఇంకా పంటకు సిద్ధం కాలేదు. ఆ సంపూర్ణ సిద్ధికి లోకమంతా కనిపెట్టుకొనివుంది. భక్తులు నిరీక్షణతో ప్రార్థిస్తున్నారు. అపో॥కార్య 28:28లో పౌలు చేసిన చివరి ప్రకటన. దేవుని వలననైన ఈ రక్షణ అన్యజనుల వద్దకు పంపబడి వున్నదని మీరు తెలుసు

కుంటారు. వారు అది వింటారు.”

**సంపూర్ణ సంకల్పం!**

ఇప్పుడీదశలో వుంది దేవుని రాజ్యం. అంతిమ దశ యింకా రాలేదు. దేవుని పరిపూర్ణ సంకల్పం దేవునియందు దాచబడి వుంది. గత 2000 సంవత్సరాల నుంచి చరిత్రలో దేవుడు తన విమోచనాత్మక కృపా వివరాలను రాయిస్తూ వచ్చాడు. దేవుని కృప యోగ్యతలేని మానవులకు ప్రసరిస్తున్నది. దేవుని సంకల్పం సంపూర్ణంగా సిద్ధించినప్పుడు దేవుని మాట పరలోకం నుంచి చెబుతాడు. అప్పుడు ముదిరిన గింజ పరిపక్వమై పంటకోతకు సిద్ధమవుతుంది. దేవుని రాజ్యం పెద్ద గుంపు ప్రదర్శనలో కనబడదు.

**పంటదశ !**

పంట పండింది. దేవునికి స్తోత్రం! దేవుని పిల్లలకు, పరిపాలన చేసే వ్యక్తిత్వం వొస్తుంది. వారు యేసుతో కలిసి వెయ్యేళ్ళు పరిపాలిస్తారు. మత్తయి 13:43లో చెప్పబడిన విధంగా అప్పుడు నీతిమంతులు తమ తండ్రి రాజ్యములో సూర్యునివలె తేజరిల్లుతారు. దేవునికి స్తోత్రం! అది కొడవలితో పంట కోసే సమయం. 1 థెస్స 2:9, 3:13 లో ఈ రోజునే భక్త పౌలు పరీక్షించాడు. మా ప్రయాసం, మా కష్టం మీకు తెలుసు. రాత్రింబగళ్ళు కష్టం చేసి జీవనం చేస్తూ, మీకు దేవుని సువార్తను ప్రకటించాను. మన ప్రభువైన యేసు తన పరిశుద్ధులందరితో వచ్చినప్పుడు తన తండ్రియైన దేవుని యెదుట మీ హృదయాలను పరిశుద్ధత విషయమై అనింద్యమైనవిగా ఆయన స్థిరపరచటానికి మేము మీ యెడల ఎలాగు ప్రేమతో అభివృద్ధి పొంది వర్ధిల్లుతున్నామో, అలాగే మీరును ఒకని యెడల ఒకరును మనుషులందరి యెడల ప్రేమతో అభివృద్ధి పొంది, వర్ధిల్లునట్లు ప్రభువు దయచేయును గాక! ఆమెన్!!



### దయచేసి ప్రార్థించండి

దైవజనులు ఆచార్య ఆరార్కే మూర్తి నాయన గారి పక్షంగా ప్రార్థించే స్పందన ఆధ్యాత్మిక కుటుంబ సభ్యులందరికీ మా ప్రత్యేక వందనాలు. దైవజనుని పెద్ద వయసులో వచ్చే ప్రతి బలహీనతలో దేవుడు తన బలాధిక్యాన్ని ప్రసాదిస్తున్నారు. ఈ మధ్యనే ప్రోస్టేటు ఆపరేషన్ జరిగింది. గతంలో వలె దూర ప్రయాణాలు చేయటం లేదు. దగ్గర ప్రాంతాలకు మాత్రమే వెడుతున్నారు. అమెరికాలో తెలుగు ప్రజలు దైవజనుని ఆహ్వానిస్తున్నారు. ప్రభువు చిత్తమైతే అమెరికా ప్రయాణం చేస్తారు. పాఠకులు ప్రార్థించాలని మనవి. - **ఎడిటర్**



ముఖ చిత్ర సందేశం

# స్వాతంత్ర్యం మా జన్మహక్కు



డా. దేవసహాయం పంతుల



**స్వతంత్ర్యం మా జన్మహక్కు అంటూ పరాధీన దాస్యంలో మ్రగ్గిపోతూ ఎన్నో జాతులు పోరాటం సాగించాయి. అలాగే అయిదు దశాబ్ధాల క్రిందట భారతజాతి బ్రిటీషు ప్రభుత్వం నుండి స్వతంత్ర్యం పొందింది. మన స్వతంత్ర్యానికి ఏభైఎనిమిదేండ్ల వయస్సు. ఎన్నెన్నో గృహచ్ఛిద్రాలు, ఎన్నో ఆశాభంగాలు, కులతత్వాలు, హత్యా రాజకీయాలు మన దేశాన్ని అట్టిట్టు చేశాయి. నిందలు మోపటానికి ఇది పరాయి ప్రభుత్వం కాదు. స్వతంత్ర భారతం. ప్రజా స్వామ్యం సజావుగా సాగాలంటే, విభిన్న వర్గాల మధ్య సదవగాహన, సయోధ్య వుండాలి. లేక పోతే, స్వతంత్రం ఆత్మహత్యకు గురి అవుతుంది. గాంధీజీ, వినోభా భావే, రాధా కృష్ణన్ ప్రభృతులు స్వరాజ్యాన్ని ఆధ్యాత్మీకరించి చూపాలని విశ్వ ప్రయత్నం చేశారు. వారికి మన జాతి ఎంతో కృతజ్ఞత చూపాల్సి వుంది.**

**స్వతంత్ర్యమంటే?**

దేవుని వాక్యంలో నిలిచిన వారే విశ్వాసులు. వీరే యేసుశిష్యులు, వీరే వాక్య సత్యాన్ని గ్రహించ గలరు. అప్పుడు సత్యమే వారిని స్వతంత్రుల్ని చేస్తుంది, అని ప్రభువు యోహాను 8:31 లో నిర్ద్వందంగా చెప్పాడు. యేసే సత్యమై మనల్ని స్వతంత్ర జీవుల్ని చేస్తాడు. పాపం, ఆత్మ వంచన, సైతానీయ మోసం నుంచి విడుదల ప్రసాదిస్తాడు. స్వతంత్రం అంటే మన ఇష్టమొచ్చినట్లు తిరిగే స్వేచ్ఛకాదు. దేవుణ్ని వెంబడించడానికి స్వేచ్ఛ. యేసే పరమ సత్యమై మనలో దేవుని చిత్తాన్ని సంపూర్ణంగా నెరవేరుస్తాడు.

ఇది క్రీస్తు యిచ్చిన స్వాతంత్ర్యం, అంచేత మనం స్థిరంగా నిలవాలి. మళ్ళీ దాస్యమనే కాడిక్రింద చిక్కుకోకూడదు. గలతీ 5:1. చూచారా! స్వతంత్రం పొందాక, మనలో స్వార్థం గనుక వుంటే తిరిగి దాస్యమనే కాడిక్రిందికి

వెళ్ళిపోతాము. త్యాగనిరతి లేనిదే స్వతంత్ర్యం నిలవదు. ఈ స్వతంత్రం పరార్ధమై జీవించటానికే గాని, స్వార్ధం కోసం కాదని గ్రహించాలి.

**యేసు మరణం !**

అందరూ గగ్గోలు పెడుతూ, ఈ యేసును చంపి మాకు బరబ్బాను విడుదల చేయమని ఏకగ్రీవంగా కేకలు వేశారు. ఈ బరబ్బా అలజడిదారు, హంతకుడు, నిర్బంధంలో వున్న ఖైదీ. బరబ్బా రాజకీయ ఖైదీ. యూదులలో కొందరికి బరబ్బా గొప్ప "హీరో" అసలు విచిత్ర మేమిటంటే, బరబ్బా నేరాలన్నీ యేసు మీద మోపుతూ లూకా 23:14 లో ప్రజలను యీయన తిరుగు బాటుకు రేపుతున్నాడు అన్నారు. ఇదెంత విడ్డూరం! అయితే, బరబ్బాకు విడుదల కలగాలంటే యేసు సిలువ వేయబడాలి. అంటే, యేసు మరణంలోనే పాపికి విడుదల వుంది. స్వతంత్రం పొందటంలో వుద్దేశం దాన్ని యిచ్చిన యేసుక్రీస్తుకు విధేయులవటమే!

**బలహీనులు !**

స్వతంత్రం నీకుందని చెప్పి బలహీన సోదరుడిని నిరాకరించకూడదు. తీర్పు తీర్చకూడదు. ప్రేమ కలిగి నడుచుకోవాలి. నీ కెంత స్వతంత్రముందో, ఆ బలహీన సోదరుడికి కూడా అంతే స్వతంత్రముంది గదా! మన అందరి కోసం క్రీస్తు చనిపోయాడు. మన స్వాతంత్ర్యం దూషణపాలు కాకూడదు. దుర్వినియోగం కాకూడదు. 1కొరింథీ 10:23,24. అన్నింటిలో నాకు స్వతంత్రం వున్నా, అన్నీ క్షేమాభివృద్ధి కలుగజేయవు. స్వతంత్రం వున్న వాడు తన కొరకే కాదు ఎదుటి వానికి మేలు చెయ్యాలి.

**క్రైస్తవ స్వతంత్రం !**

స్వతంత్రం వుందని చెప్పి క్రైస్తవ విశ్వాసి తన యిష్టమొచ్చినట్లు బతకడు. అన్నిటిలో స్వతంత్రమున్నా దేనికీ లోబడడు. ఏ బలహీనతకూ లోను కాడు. అలా కావడానికి ఒప్పుకోడు. 1 కొరింథీ 6:12. గమనించాలి. విశ్వాసులు చేసే కొన్ని పనులు, పాపాలు కాకపోవచ్చు. గాని, అవి వారి జీవితాలను ప్రభావితం చేసి, ప్రభువుకు దూరం చేస్తాయి, అలాంటప్పుడు వాటిని చేయకూడదు. జ్ఞానం లేని వారికి స్వతంత్రం వెర్రితలలు వెయ్యవచ్చు. బలహీనమైన మనస్సాక్షి గలవారిని ఒక కంట కనిపెట్టి వుండాలి. మన స్వతంత్రం వారిని పాడు చేయకూడదు. నీ సోదరుడికి అభ్యంతరం కలిగించకుండా వుండాలంటే స్వతంత్రాన్ని పూర్తిగా వినియోగించుకోలేని పరిస్థితులు ఏర్పడతాయి. క్రైస్తవ స్వతంత్రం క్రైస్తవ బాధ్యతలతో ముడిపెట్టబడివుంది.

ప్రేమ లేని స్వతంత్రం మొండిహారం కిందికి దిగజారుతుంది. తోటి సోదరుడిని బలపరచటం ముఖ్యం! భ్రష్టత్వానికి దాసుడైన మనిషి మరొకరికి స్వాతంత్ర్య మివ్వగలడా? దేని వలన జయింపబడతావో దానికి నీవు దాసుడివవుతావు. 2 పేతురు3:19.





ప్రభువు మనకిచ్చే స్వతంత్రం ఆయనను సేవించటానికే? అది మరి దేనికీ దుర్వినియోగం కాకూడదు.

**ప్రేమ బానిసలం !**

యేసు క్రీస్తు మనల్ను విలువపెట్టి కొన్నాడు. గనుక మనం మనుషులకు దాసులము కాకూడదు. 1 కొరింథీ 7:23. ఈ రోజున మనుషులంతా పాపానికి బానిసలై బతుకుతున్నారు. వీరు ప్రభువుకు తమనుతాము సమర్పించుకొని, పాప శక్తిని జయించగలుగుతారు. బానిస యజమాని తన బానిసను అమ్ముకున్నాక, ఆ బానిస మీద అధికారం కోల్పోతాడు కదా! మనం క్రైస్తవులమయినప్పుడు క్రీస్తుకు బానిసల మవుతున్నాము. అంటే, మనకు స్వతంత్రం ప్రాప్తిస్తుంది. పాపం మన మీద ప్రభుత్వం చేయదు. గమనించాలి.

ఒక ఖైదీ వున్నాడనుకోండి. అతడికి స్వేఛ్ఛ దొరికింది. కాని అతడు తిరిగి చెరసాలలో ప్రవేశించి, నేనిక్కడే వుంటానన్నా డనుకోండి. అతనెలాంటి మనిషి? ఓ జంతువు వుందనుకోండి. దాన్ని బోనులో నుంచి విడిపిస్తే, అది తిరిగి బోనులోకి పోతుందా? విశ్వాసులారా! క్రీస్తునందు మీకు విమోచన లభించింది. పాప బంధకాలు తొలగి పొయ్యాయి. అయితే తిరిగి దాస్య మనే కాడిక్రిందికి వెళ్ళవచ్చా? ఏ విధమైన దాస్యంలోకి పడిపోకూడదు. అది మతాచారం కానివ్వండి, లేదా పాపం కానివ్వండి. అందులోకి పోయి, దానికి లోను కాకూడదు.

**జన్మహక్కు !**

మీ స్వతంత్రాన్ని క్రీస్తుకోసం జీవించటానికి, ఆయన ఇష్టానుసారంగా సేవచేయటానికి వినియోగం చెయ్యాలి. స్వాతంత్ర్యం వర్ధిల్లాలి. క్రీస్తునందు మనకు స్వాతంత్ర్యం జన్మహక్కు. మానవులంతా పాపానికి బందీలని గలతి 3:22 చెబుతోంది. పాపం తన కబంధ హస్తాలలో మనుషులను బంధించి వేసింది. పాపపు బోనులో ప్రతి మనిషి చిక్కుకున్నాడు. గతకాలపు అపరాధాలన్నీ మనిషికి, పీడకలలై వేధిస్తాయి. పాపిష్టి విషయాలకై మనసు పరుగెడుతుంది. మనల్ను దేవుడు విడుదల చేశాడు. క్రీస్తునందలి విశ్వాసమే మనకు విడుదల. అందరమూ పాపం చేత బంధింప బడిన ఖైదీలం.

***క్రీస్తును స్వకీయ రక్షకునిగా నమ్మిన వాడు మాత్రమే ఈ చెరనుండి బయట పడగలడు. ప్రభువు నిన్ను విడుదల చెయ్యాలని చూస్తున్నాడు. సోదరుడా! సోదరీ! నీవు క్రీస్తునందు స్వతంత్రుడివా? మన దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం వున్నా, ఈ ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం లేకపోతే అది సంపూర్ణం కానేరదు. అందుకే మనం చెరలో వున్న వారిని విడిపించటానికి సిద్ధం కావాలి. జై క్రీస్తు! ఆమెన్!***





యువ స్పందన

# బంగారు పతకము



శ్రీమతి. గ్రేస్ విజయ

***అపరంజిని సంపాదించుట కంటే జ్ఞానమును సంపాదించుట ఎంతో శ్రేష్ఠము. వెండిని సంపాదించుట కంటే తెలివిని సంపాదించుట ఎంతో మేలు. సామెతలు 16:16.***

బ్రాండన్‌కు ఆటలంటే ప్రాణం. పసితనం నుండి ఆటలలో ప్రావీణ్యాన్ని పొందాలనే తపన. పదహారు సుదీర్ఘ సంవత్సరాలుగా తన సర్వస్వాన్ని మల్లయుద్ధము ఆటకై అంకిత భావంతో తర్ఫీదు తీసుకొన్నాడు. ఒలింపిక్స్ క్రీడలలో ఏడువేల మంది ప్రేక్షకుల మధ్య మల్ల యుద్ధములో పోటీ పడుతున్నాడు.

అప్పటికే నలుగురిని ఓడించాడు. గత ఆరు సంవత్సరాలలో ఓటమి లేనివానిగా ఉంటూ బంగారు పతకాన్ని గూర్చి కలలు కంటూ ఉండేవాడు. ఆ బంగారు పతకం గుండెలపై బరువుగా వ్రేలాడుతున్న అనుభూతితో ఆ చివరి ఆటలో పోటీదారుగా ఉత్సాహంతో పాల్గొన్నాడు. కోచ్ ప్రోత్సాహంతో చాలా చక్కగా ఆట ఆడుతూ మనస్సులో దేవుని ప్రార్థిస్తూనే ఉన్నాడు. "ప్రభువా నా శక్తినంతటిని ఉపయోగిస్తాను దానికి ఫలితంగా నీ అనుగ్రహాన్ని దయచెయ్యి. గెలుపు ఓటమి భారము నీదే ప్రభూ" అని ప్రార్థించాడు.

బ్రాండన్ తండ్రి మల్లయుద్ధంలో ప్రవీణుడు. ఆరవ ఏట బ్రాండన్‌ను తల్లిదండ్రులు ప్రోత్సాహించే వారు. తండ్రి ఆశయాలు నెరవేర్చాలని ఆట చాలా గొప్పగా ఆడాలని ఉగ్రూతలూగుతూ రంగంలో దిగాడు. విధివశాత్తు బంగారు పతకం స్వల్పంలో కోల్పోయి ద్వితీయ స్థానమైన రజిత పతకాన్ని పొందుకొని విజేతగానే నిల్చాడు. కాని గుండెల్లో కొంత బాధ దాగింది. బంగారు పతకం కోల్పోయిన అనుభవం తనలో దాచుకొని తనను ప్రోత్సాహించి ప్రేమతో నిలిచిన స్వకుటుంబీకులు, సన్నిహితులు, స్నేహితులు, తన దేశస్తుల మధ్య చిన్నబుచ్చుకుని బాధతో ఖిన్నమైన మోముతో, అమ్మ అమ్మమ్మ, సన్నిహితులతో వెనుదిరిగి ఇల్లు చేరాడు.

బ్రాండన్ ప్రత్యర్థి అలగ్జాండర్ జర్మనీలో నాలుగుసార్లుగా విజేత. బ్రాండన్ అలెగ్జాండర్ ఆటలో నేర్పరితనం వీడియో ద్వారా గమనించి ఆటలో మెళకువులను నేర్చుకొనేవాడు. తప్పక బంగారు పతకం పొందే ఆసక్తితో ఎన్నో విధాలుగా శ్రమించాడు.

ఒక్కసారిగా ఆటలో రజిత పతకం వచ్చిందేమిటి? నీ సన్నిధి నాకు తోడుగా ఉంచు అని పదేపదే ప్రార్థించానుకదా అని తలంచాడు. బంగారు పతకం పొందిన అలెగ్జాండర్ ఆట అన్యాయమని బ్రాండన్ కోచ్ ఆట పూర్తి అయిన వెంటనే బ్రాండన్‌ను సమీపించి అభినందించి చిటికెలో నీకు దక్కవలసిన పతకం అతనికి చిక్కింది. నీ ఆట చాలా న్యాయముగా ఆడావు. నీకే గెలుపు రావలసినది. వాదించి మరలా గెలుపు పొందవచ్చు గాని అది కుదిరేపనిగా లేదు అని బాధ వెలిబుచ్చాడు.



బ్రాండన్ కలలు కరిగిపోయాయి 1984లో అతనికి 3 సంవత్సరాల వయస్సు నుండి ఒలింపిక్స్ ఆట కోసం వాళ్ళఅమ్మ అతనిని నిద్రలేపి ఆట చూపించింది టీవీలో వచ్చీరాని మాటలలో ఆ బంగారు పతకం నాకు కావాలి అన్నాడట. తల్లి మురిపెంగా నిజంగానే నీవు అందుకోగలవు బంగారు పతకాన్ని. దేవునిపై అచంచల విశ్వాసంతో గురివైపు చూస్తూ గట్టి కృషి, సంకల్పం ఉంటే తప్పక సాధిస్తావు, నాన్నకు పేరు తెస్తావు అని ముద్దాడిందట.

బంగారు, రజిత పతకాల పంపిణీ చాలా ఘనమైన ఉత్సాహంతో జారీ చేస్తారు. ఘనమైన స్థానాల అధికారులు, గొప్ప క్రీడాకారులు, క్రీడాభిమానులు మధ్య ఎంతో సంబరంగా రజిత పతకాన్ని అందిస్తూ ప్రశంసలతో ముఖ్య అతిధి ప్రసంగించారు. వీరి గౌరవార్ధం గొప్ప విందు జరిగింది. ఆ గొప్ప రోజుకు ప్రత్యేకతనిస్తూ ఆట కార్యకర్తలు పోటీ ఆట పేరున చొక్కాలు అనేకులకు బహూకరించారు. దానిపై దేవునివాక్యం వ్రాయబడింది అంతగా బ్రాండన్ గుర్తించుకోలేదు. సామెతలు 16:16.

ఆ తర్వాత రోజు ఎందరో అభిమానులు ఇ-మెయిల్ పంపారు. ఒక వ్యక్తి అభినందన సందేశంతో పాటు సామెత 16:16 మరలా పంపారు. బ్రాండన్ ఆలోచనలో పడ్డాడు. "నిజమే ప్రభువా. జ్ఞానం కంటే గొప్పది ఏముంది? ఒలింపిక్స్‌లో మహా ఘనత బంగారు పతకం కంటే జ్ఞానమే విలువైనది. నా శక్తి లోపం లేకుండా కష్టించాను. దేవా, నీవు ఏ ఫలితాన్ని ఇచ్చినా స్వీకరిస్తానని ప్రార్థించాడు. ఫలితము దేవునికే వదిలాడు. "ఈ రజిత పతకం నీ చిత్తమైతే అంగీకరించే మనస్సు నియ్యి" అని ప్రార్థించాడు. ఆ తర్వాత రోజే ప్రత్యేక ఉద్యోగ పిలుపు - చిన్న పిల్లలను క్రీడా కారులుగా తీర్చిదిద్దనివ్వాలి. ఉత్తమ ఆశయాలుగల సామర్ధ్యంతో ఆశాజనక చరితార్థులుగా జీవించే జీవిత సత్యంతో కూడిన తర్ఫీదు ఇవ్వాలని ప్రత్యేక

ఆహ్వానం వచ్చినది. అంత విలువైన ఉద్యోగానికి బ్రాండన్ తనను వ్యక్తిగా నిర్ణయించారని కూడా తెలిపారు. ఫిలిప్పి 4:13 నన్ను బలపరచు వాని యందే సమస్తము చేయ గలను. వాక్యం ద్వారా బలం తెచ్చుకొని  తల్లి అనుమతితో ఉద్యోగంలో చేరి సంతృప్తిగా, ఆనందంగా జీవితాన్ని కొనసాగించ సాగాడు.

ఒక రోజు వింతైన ఆశ్చర్య కార్యం జరిగింది. ఫోనులో క్రీడాశాఖ అధికారి నుండి అనే సరికి ఉలిక్కి పడ్డాడు బ్రాండన్ ఫోను సమాచారంలో ముఖ్యాంశము "బంగారు పతకము విజేతవు నీవు బ్రాండన్. అలెగ్జండరు మోసగాడు. మారక ద్రవ్యాలు ఉపయోగించి ఆట ఆడడం వల్ల బంగారు పతకం రద్దు చేసి నీకే యివ్వాలని నిర్ణయమయింది" అని శుభాకాంక్షలు తెలిపారు. మరలా వేడుక జరిపారు. బంగారు పతకం విజేతగా దేవని అనుగ్రహం పొందిన గొప్ప వ్యక్తిగా అందరూ అభినందిస్తుంటే చాలా నిర్లిప్తంగా వుండి పోయాడు. "ప్రశంగల మధ్య ఎన్నో ప్రశ్నలు జవాబులు. మీ కింత మంచి అవకాశం జీవితంలో వస్తుందని ఊహించారా?" అని ఒకరు ప్రశ్నించారు. ఇది మీ జీవితానికి ఒక అపురూపమైన ఘటన. ఔనా?


"నిశ్చయంగా కాదు" చక్కగా జవాబిచ్చాడు బ్రాండన్. అందరూ ఆశ్చర్యంగా చూసారు. బుద్ధి, జ్ఞానములు బంగారము కంటే, వెండి కంటే విలువైనవి. ఈ ఓటమి గెలుపుల మధ్య దేవుడు నాకిచ్చిన జ్ఞానము బహుమతి ముందు ఈ బంగరు పతకము ఎన్నదగినది కాదు. దేవునికి ప్రధమ స్థానమిస్తూ, కుటింబీకులు, స్నేహితుల మధ్య నిజాయితీగా జీవించడం నీతికి నిలబడడం అది గెలుపైనా ఓటమైనా దేవుడిచ్చింది అందుకోవడం యిదే జీవితంలో ఆడే మంచి ప్రముఖ ఆట. యిదే చిన్నారులకు నేనిచ్చే సలహా కూడా అని ఆవేశంతో, ఉద్రేకంతో పరవశంతో పలికాడు బ్రాండన్.

సామెతలు 13 నుండి 26 – జ్ఞానము యొక్క ప్రాముఖ్యత సొలొమోను భక్తుడు వివరించారు.

బంగారు పతకం ఓటమా? గెలుపా? దేవునిలో పొందిన అనుభవంలో జ్ఞానం విలువైనది. ఆశాభంగంలో ఆశా భావాన్నివ్వగలరు. నిరుత్సాహంలో నిరీక్షణ నివ్వగలరు. అపజయాల్లో జయభేరిని మ్రోగించగలరు. ప్రతికూల పరిస్థితుల్లో అనుకూలతనిస్తారు. అసహన ఘట్టాలలో అనంత ఆనందాన్ని ప్రసాదిస్తారు. అవ్యస్థ పరిస్థితులలో ఆదరించే సందేశంగా మార్చగలరు. ఎదుర్కొనే పరీక్షలు పరమాత్ముని గూర్చి సాక్ష్యము పలికే సాధనాలుగా శ్రమలగోడు శృంగనాదంగా మార్చగలరు. భయాలన్నిటిలోనూ అభయ మిచ్చేరీతిగా మార్చగలరు. విచారాలన్నీ విజయాలుగా మార్చగలరు. బాధలన్ని ప్రబలముగా ప్రస్తుతించే స్థితిగా మార్చగలరు. దేవుడు ఇచ్చే బుద్ధి జ్ఞానము కోరదగినవి.



## నవ్వండి ప్లీజ్



### ప్రార్ధన ఎవరికి?



మనమళ్లు ఇద్దరు అమ్మమ్మ తాతయ్యల ఇంటికి సెలవులకని వచ్చారు. సాయంత్రం పడుకునే ముందు చిన్న వాడు మోకరించి బిగ్గరగా "ప్రభువా, నాకు సైకిల్ కావాలి, దయచేసి ఇవ్వు ప్రభువువా" అని ప్రార్ధిస్తున్నాడు.
పెద్ద వాడు "ఒరేయ్, ఎందుకురా అంత బిగ్గరిగా ప్రార్ధిస్తున్నావ్. దేవుడికేమన్నా చెవుడు అనుకున్నావా?" అడిగాడు.
" చెవుడు దేవుడికి కాదురా అన్నాయ్, అమ్మమ్మకు" అన్నాడు మెల్లిగా!!!

### చర్చికి సైతాను వచ్చాడు.

ఓ ఆదివారం ఉదయమే సంఘస్తులందరూ వచ్చి చర్చిలో కూచున్నారు. ఇంకా కొంత సేపటిలో చర్చి ప్రారంభమవుతుంది. అయితే ఉన్నట్టుండి టక్కున సైతాను ప్రతక్షమై వికృతంగా నవ్వుతున్నాడు. ఆ దృశ్యాన్ని చూచిన అందరూ భయంతో బయటకు పరుగులెత్తారు. ఒక్క మనిషి మాత్రం అలాగే కూచిని ఉన్నాడు. ఇతణ్ని చూచి సైతాను చాలా ఆశ్చర్యం వేసింది. అతడి దగ్గరగా వచ్చి "ఏయ్, నేనెవర్నో తెలుసా?"
"ఓ, తెలియకేం" అన్నాడు



"అయితే నేనంటే భయం లేదా నీకు?" ప్రశ్నించాడు సైతాను.
"అబ్బే, అలాంటిదేం లేదే!" అన్నాడామనిషి.
"ఏం, ఎందుకని? ఎందుకని నేనంటే నీకు భయం లేదు" గర్జించాడు సైతాను.
ఆ మనిషి అన్నాడు " నీ చెల్లితో నాకు పెళ్లయి 25 ఏళ్లుగా కాపురం చేస్తున్నానుగా!" నెంపాదిగా సమాధాన మిచ్చాడు.

### జనాలతో క్రిక్కిరిసిన సంఘం

ఆదివారం వచ్చిందంటే ఒకానొక సంఘం జనాలతో చాలా క్రిక్కిరిసి పోయి ఉంది. అలాంటి సమయంలో కొందరు కుర్రాళ్లు కత్తులు, తుపాకులు తీసుకుని వచ్చి "బ్రతుకు మీద ఆశ ఉంటే ఇక్కడ నుండి పారిపొండి. లేదా యేసయ్యకోసమే చస్తామనుకుంటే మీ ప్రాణాలు ఇప్పుడే గాల్లి కలిసిపోతాయ్, అంటూ గట్టిగా చెప్పారు.



అంతే జనాలంతా పరుపరుగున బయటకు వెళ్లిపోయారు, ఒక్క 20 మంది తప్ప. భయపడుతూ పాస్టరు గారు కూడా వేదికమీద వణుకుతూ నిలబడి ఉన్నాడు.
"పాస్టరు గారూ, వేషదారులంతా బయటకు పారిపోయారు, ఇక మీ ప్రసంగం ప్రారంభించండి" అంటూ కూచున్నారు సంఘ యువకులు.

# WHAT DO WE DO WITH OUR FREEDOM ?



**Freedom!** It's what we celebrate this month. The 15th of August is when the India declared their independence. It was a new union dedicated to the idea that each human being had a right to be free. One of its earliest acts was to institute a Bill of Rights, which forbade the government from infringing on the freedom of people to practice religious or speak or assemble.

Throughout the history of the India, most of our conflicts have been about freedom. There was workers rights and women's suffrage. The wars we have fought have always been, at least in the popular mind, about setting people free.

So we celebrate that freedom this weekend. But what is freedom? And what do we do with it? We have been given great freedoms in this country and we need to ask ourselves how we use the freedom we have.

What is freedom? To the founders and father of nation, it was freedom from the tyranny of government. It was about the people telling the government what to do instead of the government telling the people. It was about being free to worship or not worship God as one saw fit. It was about being free from excessive taxation. It was about being able to say what you think without fear of being thrown in jail.

And for the most part we experience those freedoms in our Country. But are we truly free? Are people stuck in a cycle of poverty really free? Are people ensnared by materialism or hedonism really free? Are fearful people who lock the world out either physically or mentally really free?

We aren't free. We Indians may be more free from government intrusion than other nations but we are really enslaved. We are slaves to our desires. We are slaves to our fears. As a people we are slaves to sin!

Perhaps it would help to look at what the Bible says about freedom. It says, "For you were called to freedom, brethren; only do not use your freedom as an opportunity for the flesh, but through love be servants of one another. For the whole law is fulfilled in one word, 'You shall love your neighbor as yourself.'"(Galatians 5:13-14) According to the Bible freedom is not license to do what one wilt. It is an opportunity to serve God. The exercise of true freedom is not found in doing your own thing, but in serving your neighbor.

This Christian understanding that freedom is servanthood is the exact opposite of the world's understanding.

According to the world one is free who can go wherever they want and do whatever they want. But such a person is actually enslaved to his or her own desires. Their wants control them and tell them where to go and what to do.





The Bible says, "walk by the Spirit, and do not gratify the desires of the lesh."(Galatians 5:16) Also, "if you are led by the Spirit you are not under the law."(Galatians 5:18) The only way to be free of desire of the flesh is to allow the Spirit of God to free you. If anyone is enslaved to sin only God in Jesus Christ can make him or her truly free. No government, or constitution or bill of rights can do that, only God!

In short freedom should be an opportunity to serve others not ourselves. So what do you use your freedom for? Paul described those who used their freedom for serving self. He wrote, "Now the works of the flesh are plain: fornication, impurity, licentiousness, idolatry, sorcery, enmity, strife, jealousy, anger, selfishness, dissension, party spirit, envy, drunkenness, carousing, and the like. I warn you, as I warned you before, that those who do such things shall not inherit the kingdom of God."(Galatians 5:19-21)

This is not a way of freedom it is a way of slavery to sin and death. But it seems to describe the people of our age. How much fornication and impurity do you see in our society? What about envy, strife, jealousy, anger, selfishness? And if you look close you may see a little of yourself in it too.

Those who use their freedom for serving others are described this way: "But the fruit of the Spirit is love, joy, peace, patience, kindness, goodness, faithfulness, gentleness, self-control; against such there is no law."(Galatians 5:22-23) He goes on, "And those who belong to Christ Jesus have crucified the flesh with its passions and desires. If we live by the Spirit, let us also walk by the Spirit."(Galatians 5:24-25)

As citizens of the India you have freedoms that others only dream of. The freedom to go where you want to do what you want. We take for granted the ability to just pick up and go wherever we wish on our vacations and even the economic ability to take a vacation.

What are you doing with your freedom? Are you serving others or serving yourself? Can you see selfishness and strife in your life? When you hear Paul list of the works of the flesh do you see yourself in them? If you can then you are serving yourself. If you are serving yourself then you really aren't free. You are a slave to your desires and wants.

Do you believe in freedom? Then seek to be truly free. Sacrifice your wants and desires in love to others. Seek to live the fruits of the Spirit: love, joy, peace, patience, kindness, goodness, faithfulness, and gentleness. If you want to be free to do these things then ask Jesus to set you free, not so that you can indulge yourself, but so you can live God's love for others. Declare your independence from sin and death.

స్వాతంత్ర్యదినోత్సవ సంచిక

# అడిగారు కాబట్టి

ఎం. ఆర్. కృష్ణ, సికింద్రాబాద్

**ప్రశ్న – క్రైస్తవ విశ్వాసి చనిపోయిన తరువాత తన శరీరాన్ని లేదా శరీర భాగాలను వైద్య పరీక్షలకోసం, ఇతరులకు అమర్చటం కోసం దానంగా ఇవ్వొచ్చా?**

ప్రియ సోదరులు కృష్ణ గారు,

మీ ఉత్తరం కోసం మీకు వందనాలు. ఈ సేవలో మీరిచ్చే ప్రతివిధమయిన ఆర్థిక, నైతిక, ఆధ్యాత్మిక సలహాలు, సహకారాలన్నిటిని బట్టి మీకు మా ప్రత్యేక వందనాలు. ఈ ప్రత్యేకమైన ప్రశ్న మీరు అడుగుతూ స్పందన పత్రికలో ఇలాంటివి ప్రచురించటం వలన చాలామందికి మేలవుతుందని ఇచ్చిన సలహా చాలా బాగుంది.

ఇక మన విషయానికి వస్తే, మీరడిగిన ప్రశ్న కొంతవంకు చాలా సున్నితమైన ప్రశ్న. దేహదానాన్ని, నేత్రదానం, రక్తదానం ఇలాంటివి ఎవరికి వారు వ్యక్తిగతంగా చేసుకోవాల్సిన తీర్మానాలని మా అభిప్రాయం.

ఈ విషయాలు సైన్సు అభివృద్ధి చెందుతున్న నేటి పరిస్థితికి సంబంధించింది కనుక బైబిలులో ఎలాంటి అభిప్రాయము ఇలాంటి విషయాల్లో ఉన్నదని నేననుకోవటం లేదు. అయితే కొందరు భక్తులు, సంఘాలు, క్రైస్తవ సంస్థల ఉద్దేశ్యాలు వారి అభిప్రాయాలు ఇక్కడ పొందుపరుస్తున్నాము. పఠితులు ప్రార్థనాపూర్వకంగా మీ తీర్మానాలు చేసుకోవాలని మనవి.

1988 సం.లో సదరన్ బాప్టిస్ట్ కన్వెన్షన్ వారు, ఇలాంటి దానాలను ప్రోత్సహిస్తూ ఓ తీర్మానాన్ని వెల్లడిచేశారు. " ఇతరుల బాధ నివారణ కోసం, ఇతరుల అక్కరల విషయంలో దయకలిగి తమంతటతాము దేహదానానికి అంగీకరించటం దాతృత్వపు కృపలో భాగమే!"

క్రీస్తు పునరాగమన సమయంలో అన్నీ శరీరఅవయవాలతో పునరుత్థానం ఉండాలంటే, నీవు చనిపోయేటప్పుడు అన్ని శరీరభాగాలతో చనిపోవాలని లేదు. మెడికల్ రీసెర్చికిగాని, వేరే మనిషికి అమర్చటానికి గాని నీ శరీర అవయవాలను దానం చేయటమనేది నీ వ్యక్తిగతం, నీ మనస్సాక్షి ప్రకారం చేయవచ్చు. శరీర అవయవాలను దానం చేయటం బైబిలు, తెలియజేసిన మానవ పవిత్రతకు వ్యతిరేకం కాదని, సమర్పణ, క్రీస్తువలె నిస్వార్థ ప్రేమకు ఇలాంటివి చిహ్నాలు, అని పేర్కొన్నారు.

అలాగే వివిధ డినామినేషన్‌లకు చెందిన, వివిధ అభిప్రాయాలను వెలిబుచ్చారు.

రాబిన్ ఎ. బ్రూస్ అనే ఇంగ్లాండ్ దేశానికి చెందిన దైవజనులు ఒకాయన ఈ అభిప్రాయంతో ఏకీభవించలేదు. ఆయన ఏమంటాడంటే " ఒక్క విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. దేహదానమనేది కొత్తగా వచ్చింది. మనం జీవించి ఉండగానే మన శరీర అవయవాలలో కొన్నిటిని (ఉదా।। కిడ్ని) జబ్బుపడిన వ్యక్తికి దానం చేయవచ్చు. అలాంటివి బహు అరుదుగా జరుగుతుంటుంది. అయితే నా వ్యక్తిగత అభిప్రాయమేమంటే ఓ క్రైస్తవ విశ్వాసి సాధ్యమైనంత మట్టుకు దేవుడు తనకు వాస్తవంగా ఇచ్చిన శరీర అవయవాలన్నిటితో పాటు సమాధిలోనికి వెళ్లటం మంచిది. ఇది నా వ్యకిగత అభిప్రాయం మాత్రమే! మనం, జీవించినంత కాలం మన శరీరం పరిశుద్ధాత్మకు ఆలయంగా ఉండింది కదా! చాలా సార్లు దేహదానాన్ని సమర్ధించే వారు మీ దేహం వైద్యశాస్త్రానికి చెందింది అన్నట్టు బలవంతం చేస్తారు. అయితే అది వాస్తవం కాదు శరీర అవయవాలు దేవుని చేత మనకు ఇవ్వబడినవి, అవి దేవునికి మాత్రమే చెందినవి. కనుక దేహదానం మంచిది కాదు అనే నేను సమర్థిస్తున్నాను. నీ శరీర అవయవాలన్నీ దేవుని ద్వారా నీకివ్వబడి నీవు జీవించినంత కాలం నీకు సేవచేశాయి, నీతో పాటే వాటిని కూడా గౌరవంగా సమాధి కానివ్వు. ఈ నా వ్యక్తిగత అభిప్రాయం ఎవర్నీ బాధపరచదనే నమ్ముతున్నాను."

**చర్చలో పాల్గొనుటకు ఆహ్వానం**

**ఈ విషయంలో పాఠకులకు చర్చ ఒకటి ప్రారంభిస్తున్నాము. పాఠకులు మీ అభిప్రాయాలను తెలియజేయ వచ్చు. మీ అభిప్రాయాలు క్లుప్తంగా ఉండాలి. మీ అభిప్రాయాలు దేవుని వాక్యాన్ని ఆధారం చేసుకుని ఉండాలి, అలాంటి వాటిని వచ్చే సంచికలో ప్రచురిస్తాము. తద్వారా తెలియని విషయాలు అనేక మంది తెలుసు కున్న వారవుతారు. ప్రార్థించండి, పాల్గొనండి.**

**– ఎడిటర్**

# స్వాతంత్ర్య ఫలము

-రెవ. యస్. జాన్ కొండలరావు

**కుమారుడు మిమ్మును స్వతంత్రులనుగా చేసిన యెడల మీరు నిజముగా స్వతంత్రులయి యుందురు. యోహాను 8:36.**

**మనం** భారతీయులము. భారత స్వాతంత్ర్య దినోత్సవమును ఎంతో ఆనందముగాను ఆర్భాటముగా సగర్వముగా ప్రతి సంవత్సరము జరుపుకొంటున్నాం. ఈ సందర్భము మనమందరము సంతోషింపతగినదే. ఈ స్వాతంత్ర్య సముపార్జనకై ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేశారు.. ఈలాంటి శుభసమయంలో వారిని మనము స్మరించుకొంటున్నాము. అయిననూ ఈ స్వాతంత్ర్యము లేక స్వేచ్ఛ కొన్నివిషయాలలో మాత్రమే పరిమితము.

స్వాతంత్ర్యమనగా యెహోవా దేవుడు, ఇశ్రాయేలీయులను ఐగుప్తు దాసత్వము నుండి, మోషే నాయకత్వము లో, విడుదల చేసిన విధానము. “మీరు ఐగుప్తీయు లకు దాసులు కాకుండ వారి దేశములో నుండి మిమ్మును రప్పించితిని, నేను మీ దేవుడనైన యెహోవాను, నేను మీకాడి పలుపులను తెంపి మిమ్మును నిలువుగా నడవ చేసితిని” (లేవీ 26:13).

ఈ లోకసంబంధమైన స్వాతంత్ర్యము, మనిషి స్వేచ్ఛగా ఉండి, సుఖపడుటయే అని భావించు చున్నాము. అయితే నిజమైన స్వాతంత్ర్యము గురించి ఆలోచిస్తే– ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించిన క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసి యున్నాడు. కాబట్టి మీరు స్థిరముగా నిలిచి, మరల దాస్యమను కాడిక్రింద చిక్కుకొనకుడి.

పాపమనే దాసత్వమునుండి విమోచించి స్వతంత్రునిగా చేయునది, నిష్కళంకమును, నిర్దోషమునగు గొఱ్ఱెపిల్లవంటి క్రీస్తు రక్తము. “సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును” (యోహాను 8:32) “సత్యము” అనగా యేసుక్రీస్తు. నేనే మార్గమును, సత్యమును జీవమునై యున్నాను అని ప్రభువు చెప్పుచున్నారు. అనగా యేసుక్రీస్తు ఒక్కడే మనలో స్వతంత్రులనుగా చేయువాడు.

**దుర్నీతి :–**

స్వాతంత్ర్యమనగా దుర్నీతి బంధకములు తెంపివేయబడుట. జక్కయ్య నిలువబడి ఇదిగో ఎవని యొద్ద అయినను అన్యాయముగా దేనినైననూ తీసుకొనిన పక్షమున అతనికి నాలుగువంతులు మరలచెల్లింతునని ప్రభువుతో చెప్పెను.







జక్కయ్య దుర్నీతి అనే దాస్యమునుండి విడుదల పొంది స్వతంత్రునిగ చేసియు న్నాడు. అందువలన ఆ యింటికి రక్షణ వచ్చియున్నది.

**కట్లు :–**

వాటిని విప్పి నా యొద్దకు తోలుకొనిరండి ( మత్తయి 21:2).

మానవకల్పితములైన కట్టుబాట్లను సూచించుచున్నది. కులకట్లు, జాతికట్లు యిలాంటికట్టుబాట్లనుండి కూడ మనిషికి స్వేచ్ఛ కావాలి. ఆ స్వేచ్ఛను స్వాతంత్ర్యము ప్రభువువద్దనే దొరుకును.

పదునెనిమిది ఏండ్లనుండి అపవాది బంధకముల వలన నడుము వంగిపోయిన అబ్రాహాముకుమార్తె ప్రభువైన యేసుక్రీస్తు వలన విడిపింపబడి నది (లూకా 13:11–16)

చావుకట్ల నుండి లాజరు విడిపింపబడినాడు. (యోహా 11:43–44). మీరు అతని కట్లు విప్పి పోనియుడని ప్రభువు వారితో చెప్పెను. లాజరు యేసును చూచెను, అతనితో నడిచెను. అతనికి విందుచేసెను. పాపాత్ము రాలైన స్త్రీ యేసు పాదముల చెంత చేరి తన కన్నీటితో ప్రభువుని సేవించి, తన పాపముల నిమిత్తమై పశ్చాత్తాపపడి పాపములనుండి విడుదల పొందిన సంగతి మనము పరిశుద్ధగ్రంథములో లూకా 7:39–50 లో చూడగలము.

యేసుక్రీస్తు ద్వారానే మనకు నిజమైన స్వాతంత్ర్యము పొందగలము. ఎవరైతే యేసు ప్రభువని నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని హృదయమందు విశ్వసించిన యెడల అట్టివారు రక్షింప బడుదురు. ఆవిధంగా రక్షింపబడినవారే నిజమైన స్వాతంత్ర్యము గలవారు.

ప్రభుమార్గమున పయనించి, నిజ స్వాతంత్ర్యముగల నిత్య రాజ్యములో ప్రవేశించి యుగ యుగములు పరమా నందము పొందగలము. – ఆమెన్.

**ప్రార్థన మందిరాలు**

**మందిరాలు అస్సలు లేని గ్రామాల్లో మందిరాలు నిర్మించటానికి దేవుడు మాకు దర్శన మిచ్చాడు. దేవుని మహాకృపలో ఇప్పటికి మన పరిచర్యల ద్వారా సుమారు 17 గ్రామాలోల 17 మందిరాలు నిర్మించటానికి ప్రభువు కృప చూపారు. సుమారు 1 నుండి 1.5 లక్షల రూపాయలు వరకూ ఖర్చుతో నిర్మించే ఈ చిన్న మందిరాల కోసం ప్రార్థించండి. ప్రభువు మిమ్మును ప్రేరేపిస్తే మరిన్ని వివరాల కోసం మాకు వ్రాయండి.**

– ఎడిటర్



మారిన జీవితాలు

# నా ప్రభువే నా వెలుగు

సోదరి అమ్మాజీ

నేను తూర్పుగోదావరి జిల్లాలో ప్రత్తిపాడు మండలంలో వెంకట గ్రామనివాసిని. పల్లెటూరి జీవనంతో సమృద్ధిగల పాడి పంటలూ, పచ్చని పొలాల మధ్య పచ్చగా గడిచిన బాల్య జీవితంలో అన్నీ ఆనంద జ్ఞాపకాలే ఉన్నాయి.

నాకు 1974 సంవత్సరంలో వివాహమైంది. అనుమాన పిశాచి నా భర్త నన్ను ఎన్నో కష్టాలకు గురి చేసారు. ఆ కష్టాలలో "ఏ దేవుడైనా నన్ను కరుణించలేరా?" అని అంగలార్చాను. క్రైస్తవులను గూర్చి గానీ, క్రీస్తును గూర్చి గాని వివరంగా నాకు తెలియదు. ఎన్నడూ ఆ దేవునిగూర్చి ఆలోచించలేదు.

నశించినవారిని వెదకి రక్షించే దేవుడని 1983 సం॥లో అనగా 23 సం॥ల క్రితమున కన్నీటి సముద్రంలో దిగులు చెందిన రోజుల్లో దర్శనము ద్వారా ప్రత్యక్షమయ్యారు. క్రీస్తు ప్రభువు పటాలు గతంలో చూచిన జ్ఞాపకంలో వెంటనే గుర్తించగలిగాను. కాని నమ్మకం కలుగలేదు. కొంతకాలము గడిచింది. అకస్మాత్తుగా నాతోబుట్టువు నా తమ్ముడు ట్రాక్టరు ప్రమాదంలో మరణించాడు. మరలా విపరీతంగా దుఃఖపడేసమయంలో అదే దర్శనంలో యేసుక్రీస్తును చూచాను. యీ సారి నిర్లక్ష్యము చేయలేదు. "అయ్యా, ఎందుకో నా బాధలో నీవే కన్పిస్తున్నావు. నిన్ను నమ్ముకోవాలని ఉంది. నాలో బాధలన్నీ తీసివేసి నాకు సమాధానమివ్వండి. నాపై దయచూపండి. జాలిగల దేవుడవు నీవేనని, సిలువలో మరణించావని ఎవరో చెప్తే విన్నాను. నిన్ను నమ్ముకుంటే మేలని తెలిసింది. నాకిక నీవే దైవం."

నా హృదయంలో బాధ వచ్చీరాని మాటల్లో ఆ దేవునికి విన్నవించుకున్నాను. మా పల్లెటూరిలో జనానా పంతులమ్మ గారు యింటింటికి వచ్చి పాటలు పాడి కష్టాల్లో ఉన్నవారిని ఆదరించి ప్రార్థించేవారు. వారు నాకు దేవుని వాక్యము వివరించి చెప్పి రక్షణ అవసరతను బోధించి మారుమనస్సు అనుభవంలోకి నడిపించారు. స్థిరమైన విశ్వాసము నాలో నిలిచింది. బాప్తీస్మ అనుభవం ద్వారా క్రీస్తు ప్రజలలో పాలివారిగా ఆయనచే ముద్రించబడి రక్తమాంసములలో పాలివాడగుటకు క్రమంగా రొట్టె ద్రాక్షారసము స్వీకరించి క్రీస్తు స్వకీయులమయ్యాము. దేవునికి స్తోత్రం. హల్లెలూయ.

యింతలో నా కన్నీటి ప్రార్ధనను ఆలకించిన క్రీస్తు నా భర్తలో రక్షణానుభవాన్ని తన ప్రణాళికలో ఎదుర్కొన్న నాలుగు గండాల ద్వారా శ్రమలు తప్పించి స్థిరపరిచారు. దేవుని మహిమను గుర్తించి నా భర్త పూర్తిగా తన జీవితాన్ని సమర్పించుకున్నారు.

కానీ సైతాను శోధనలకు గురై తిరిగి నన్ను బాధించసాగారు. మరొక పెద్ద విపత్తు సంభవించగా తిరిగి త్రిప్పుకోలేని స్థితిలో అసహాయదశలో ప్రభువు చెంత చేరారు. ఆఖరి సమయంలో తిరిగి సంసోను వలె పశ్చాత్తాపపడ్డారని నా దృఢనమ్మిక. నేను చేసిన విజ్ఞాపన అబ్రాహాము లోతు ఆత్మీయ స్థితికై గోజాడి విజ్ఞాపన చేసినవిధంగా సాగింది.





నా భర్త చనిపోయిన కొన్ని నెలలకు ప్రభువు తిరిగి నన్ను దర్శించారు. "అమ్మా, అమ్మాజీ, నేను, నిన్ను నీ కుటుంబాన్ని పోషిస్తాను. నేను నిన్ను విడువను ఎడబాయను. అరచేతిలో నిన్ను చెక్కుకున్నాను. ముదిమి వరకు నిన్ను ఆదుకుంటాను. విధవరాలి పక్షంగా న్యాయము తీర్చు దేవుడను.

దుఃఖపడువారు ధన్యులు వారు ఓదార్చబడతారని అభయమిచ్చు వాగ్ధానాలు నన్ను ఎంతగానో ధైర్యపరిచాయి. మత్తయి 6:1,6 లో ఉన్నట్లు మా జీవితాలలో అంతరంగ పరిశుద్ధత, అంతర్గత పరిశీలన, రహస్య ప్రార్ధన, దేవునికే మహిమ కరంగా మన ప్రవర్తన ఉండాలని, ఉప్పు, వెలుగుగా ఉపయోగకరంగా జీవించాలని, ప్రార్ధన చేయునప్పుడు విశ్వాసంగా చేయాలని, వార కూడికల్లో ఆదివారము జరిగే ఆరాధనలో ఎన్నో గొప్ప సంగతులు నేర్చుకుంటున్నాము. ప్రభువు దర్శనంలో ఒక వృద్ధుని చూపించారు. వారి ద్వారా నాకు పోషణ జరుగునని తెలియపర్చారు. అదే రీతిగా మా ప్రాంతమునకు చెందిన వ్యక్తి శ్రీ కృష్ణుని పరమభక్తుడు. శ్రీ పిచ్చయ్య చౌదరిగారు 2006 నేటికి 98 సం॥రాలు పై బడిన ముసలి వృద్ధుడు. గతంలో చాలా గొప్ప ఉద్యోగిగా పదవీ విరమణ గావించి, తన బిడ్డలు డాక్టర్లు, ఇంజనీర్లుగా విదేశాల్లో స్థిరపడగా భార్య మరణము ద్వారా ఏకాకిగా మిగిలాడు. ఆ తాతగారి జీవితం ఏకాంతము కాగా సంరక్షించుటకు ఒక స్త్రీ సహాయం కోరారు.

నేను నా బిడ్డలను, మా అమ్మగారి వద్ద వదలి, సేవ చేయుటకు గీతా మందిరంలో తాతగారికి పరిచర్యలో సాగాను. జీతము డబ్బులు బిడ్డలకు పంపి నా విరామ కాలంలో క్రీస్తుప్రభుని స్మరిస్తూ, ప్రార్ధనలో జీవిస్తూ గీతా మందిరములోనికి ప్రవేశించువారికి నా సాక్ష్యం చెప్పుట, తాతగార్కి నా అనుభవాలు దర్శనాలు తెల్పి వాక్యం చదివి వినిపించుట చేస్తున్నాను.


మా యిద్దరి సాక్ష్యాలు ప్రచురించుటకు సహకరించిన గ్రేస్ విజయమ్మ గారు యిటీవల మా వీధిలో యిల్లు కొనుక్కున్నారు. వారింట్లో క్రీస్తు గెత్సమనె ప్రార్ధన పటము చూచి పాస్టరుగారు వారి కుటుంబంతో పరిచయం చేసికొని సంఘమునకాహ్వానించారు. అప్పటి నుండి అయ్యగారు సుందరరావు గారు అమ్మగారు వారి బోధలు హెచ్చరికల ద్వారా అప్పుడప్పుడు మమ్ములను ప్రోత్సాహపరుచుచున్నారు. గాన ఈ సాక్ష్యాన్ని చదివిని మీరు నా విశ్వాస జీవితం బలపడి అనేకులను రక్షణానుభవంలో నడిపించే సమరయ స్త్రీ వంటి సాక్షిగా మరియవంటి ప్రేమగల పాదాల వద్ద నేర్చుకొనే స్త్రీగా, లూదియావలె క్రీస్తు భక్తులను ప్రేమించే దాన్నిగా దోర్కావలె అందరికీ సహాయపడే వ్యక్తిగా దీవించమని దయతో ప్రార్ధించండి. నా పేదకుటుంబం నిమిత్తము, మా తాతగారి కోసం పాస్టరు రవిగారి కుటుంబము చల్లగా ఉండాలని ఆ దేవుని ప్రార్ధిస్తూ ముగిస్తున్నాను. **ప్రభువునందు మీ సోదరి - అమ్మాజీ**

## తాతగారి సాక్ష్యం

అమ్మాజీ గారూ మీ సేవలు కొనియాడదగినవి. వృద్ధాప్యంలో ఆ ప్రభుని నమ్మి మీ నాన్నగారు పొందిన శాంతికై మీ కృషి ఫలితానికే అభినందిస్తున్నాము. మా కృతజ్ఞత అని పొగిడారు.

ఎన్నో సంవత్సరాలు వ్యర్ధంగా గడిపాను. ఎన్నో దర్జాలు అనుభవించాను. కానీ నేటికి నిజదేవున్ని నమ్మాను. ఇక ఆ పరలోక నాధుని ప్రశాంతంగా చేరే నెమ్మదిలో నున్నాను. హల్లెలూయా!






### మానవుని విమోచన - రక్షణయొక్క ఉద్దేశము

"దేవుని కృపా మహదైశ్వర్యమునుబట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తము వలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగి యున్నది". ఎఫెసీ 1:7.

"నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి, ప్రతి వంశములోను, ఆయా భాషలు మాట్లాడు వారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములను, దేవుని కొరకు మనుష్యులను కొని, మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను యాజకులనుగాను చేసితివి. గనుక వారు భూలోకమును ఏలుదురు" ప్రకటన 5:9–10.

పడిపోయిన మానవుని విమోచించు నిమిత్తము దేవుడు రక్షణ మార్గమును ఏర్పరచినాడు. తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా ఆయన తన ఉద్దేశమును నెరవేర్చుచున్నాడు. పాపమనునది మానవుడు ఎదుర్కొనే గొప్ప ఆపదైతే, విమోచనమనునది మానవుడు పొందే గొప్ప ఆశీర్వాదము. రక్షణద్వారా మనకు పాపము నుండి, పాపము యొక్క పర్యవసానము నుండి విమోచన దొరుకుతున్నది. పాపముయొక్క పరిహారము నుండి మనము తప్పించుకొనుటకే రక్షింపబడలేదు గాని దేవుడు, నిత్యత్వము నుండి మనతో సహవసించవలెనని కోరినాడు. అందును బట్టి మనము రక్షింపబడినాము. క్రీస్తులో దేవుడు మానవునికి అనుగ్రహించే విమోచనమును గూర్చి వాక్యము బహు తేటగా వివరించుచున్నది.

## 1. యేసుక్రీస్తుద్వారా విమోచన

1. యేసుక్రీస్తు మానవుని విమోచకుడై రావలెనని దేవుడు నిర్ణయించినాడు. దేవుని మూలముగా క్రీస్తు మనకు జ్ఞానమును, నీతియు, పరిశుద్ధతయు, విమోచనమునై యున్నాడు 1కొరింధి. 1:30. తన ప్రజలకు విమోచకుని అనుగ్రహించెదనని దేవుడు పాత నిబంధన





ప్రవక్తలతో వాగ్దానము చేసినాడు. యెషయా 59:20. ఆదినుండియు మానవుడు విమోచకుని అవసరత తనకు వున్నదనే విషయమును గుర్తించినాడు. కీర్తన 49:7–8. తన విమోచకుడు సజీవుడనియు, తాను చనిపోయిన తరువాత ఆయనను చూతుననే నిరీక్షణ యోబు కలిగియుండెను. యోబు 19:25. తన ప్రజల విమోచకునిగా యేసుక్రీస్తు అవతారమూర్తియై వచ్చినాడు. లూకా 1:68.

2. యేసుక్రీస్తు నరావతారుడై అనేకుల విమోచనక్రయధనముగా తన్ను తానే అర్పించుకొనెను. తన తండ్రి చిత్తమునకు సంపూర్ణ విధేయతను చూపించెను. మత్తయి 20:28. "మన తండ్రియైన దేవుని చిత్తప్రకారము క్రీస్తు మనలను ప్రస్తుతపు దుష్టకాలములో నుండి విమోచింపవలెనని మన పాపముల నిమిత్తము తన్ను తాను అప్పగించుకొనెను". గలతీ 1:4. సమస్త దుర్నీతి నుండి మనలను విమోచించుటకును, మనలను పవిత్రపరచుట కొరకు తన్నుతాను అర్పించుకొనెను. తీతు 2:14

3. తన్ను తాను అర్పించుకొనుట ద్వారా, తన రక్తము చిందించుటద్వారా మన కొరకు నిత్య విమోచనము సంపాదించెను. హెబ్రీ 9:12. ఎఫెసీ 1:7, అమూల్యమైన రక్తముచేత, అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్ల వంటి క్రీస్తు రక్తముచేత మనము విమోచింపబడినాము. మనమువిలువ పెట్టికొనబడినవారము. 1 పేతురు 1: 18–19, 1 కొరింధి. 6:20, 7–23.

మనుష్యులందరికి దేవుడు అనుగ్రహించే సంపూర్ణ విమోచనను మనము క్రీస్తునందు కలిగియున్నాము. యెషయా 52:3, కొలస్సీ 1:14. కుమారుడు పాపిని స్వతంత్రునిగా చేసినప్పుడు అతడు నిజముగా స్వతంత్రుడే. యోహాను 8:36. ధర్మశాస్త్రపు శాపము నుండి, నియమముల నుండి క్రీస్తు మనలను విమోచించినాడు. గలతీ 3:13. క్రీస్తుయేసు నందు జీవమును ఆత్మ నియమము పాప మరణముల నియమము నుండి విశ్వాసిని విడిపించును. రోమా 8:2..

## 2. పాపము నుండి విమోచన

క్రీస్తుయేసు నందలి రక్షణద్వారా, పాపము నుండి పాపదాసత్యము నుండి, పాపముయొక్క పర్యవసానమునుండి మనకు సంపూర్ణ విమోచన దొరుకుచున్నది. ఈ విడుదలలోని విషయము లేవనగా:

**1. పాప క్షమాపణ:**

దుష్టులు తమ పాపము విషయమై మారుమనస్సు నొంది, విశ్వాసముతో దేవునితట్టు



తిరిగిన యెడల, ఆయనవారి పాపములను ఎన్నడు జ్ఞాపకము చేసికొనడు యెషయా 43:25, యిర్మియా 31:34, హెబ్రీ 8:12. ప్రభువు ఏదైనా పాపమును క్షమించినట్లయిన, అదియే సంపూర్ణ క్షమాపణ. ఆయన బహుగా క్షమించును. యెషయా 55 : 7; యిర్మియా 5:20; కీర్తన 86:5; మీకా. 7:18-19.

తన పాపమును గూర్చి పశ్చాత్తాపపడే మానవునికి దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తు చిందించిన రక్తము ద్వారా పాప క్షమాపణ కలుగజేయుచున్నాడు. మత్తయి 26:28, హెబ్రీ 9:22, లేవీ 17:11.

యేసుక్రీస్తునందు విశ్వాసముంచి ఆయన క్షమిస్తాడు అని నమ్మే ప్రతి పాపికి ఆయనవద్ద క్షమాపణ దొరుకుచున్నది. అపో 10:43; 13:38, ఎఫెసీ 1:7, కొలస్సీ 2:13; లూకా 1:73, 1 యోహాను 2:12. తన అతిక్రమములకు పరిహారము నొందినవాడు. తన పాపములకు ప్రాయశ్చిత్తము నొందినవాడు ధన్యుడు. కీర్తన 32:1-2.

**2. పాపమాలిన్యము నుండి పవిత్రత:**

దేవుడు తాను క్షమించిన పాపము, అతిక్రమము యొక్క మచ్చలు లేకుండా వాటిని బొత్తిగా తుడిచివేయును. యెషయా 43:25; 44:21,22. పాపముచే రక్తమువలె ఎర్రనైన హృదయము హిమముకంటె తెల్లనగును. యెషయా 1:18. గొఱ్ఱెపిల్ల రక్తము ప్రతి పాపము నుండి పవిత్రులనుగా చేయును. ఇది దేవుని నిర్ణయము. 1 యోహాను 1:7; జెకర్యా 13:1; 1 కొరింధి. 6:9-11.

**3. పాపము యొక్క ప్రభావము నుండి విడుదల:**

రక్షింపబడని పాపి అపరాధముల చేతను పాపములచేతను చచ్చినవాడును, పాపమునకు దాసుడునై యున్నాడు. ఎఫెసీ 2:1. యోహాను 8:34. రక్షణ అనే కార్యములో క్రీస్తు అతనిని స్వతంత్రునిగా చేయుచున్నాడు. యోహాను 8:36. పాపము నుండి విమోచింపబడి దేవునికి, నీతికిని దాసుడగుచున్నాడు. రోమా 6:18,22. అతడు పాపము విషయమై చనిపోయినవాడు గనుక, పాపములో ఏ మాత్రమును జీవించడు. రోమా 6:2,11. "మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను". 1 పేతురు 2:24. దేవుని మూలముగా దుష్టుడు వానిని ముట్టడు. పాపము చేయుట, పాపములో జీవించుట యనునది విశ్వాసి తాను నూతన జన్మముద్వారా పొందిన స్వభావమునకు వ్యతిరేకము. 1 యోహాను 3:9, 5:18.



**4. పాపపరిహారము నుండి విడుదల :**

క్రీస్తు రక్తము నందు ప్రాయశ్చిత్తము దొరుకునని నమ్మే ప్రతి వారి యెడల దేవుడు తన ఓరిమిని కనపర్చును. రోమా 3:25; 8:33-34. ప్రాయశ్చిత్త రక్తముద్వారా కడగబడిన పాపములకు ఆయన శిక్ష విధించడు. హెబ్రీ 10:17,18; నిర్గ12:13. దేవుడు మానవులను క్రీస్తుద్వారా తనతో సమాధానపరచుకొనినప్పుడు, వారి అపరాధములను వారిమీద మోపడు. 2 కొరింధి. 5;18-19, రోమా 4:8. క్రీస్తు మనకోసము శాపమై మనలను ధర్మశాస్త్రపు శాపము నుండి విమోచించెను. గలతీ. 3:13.

**5. పాపమును దూరపర్చుట.**

క్షమింపబడిన పాపమును తన బిడ్డల నుండి దేవుడు ఎట్లు దూరపర్చుచున్నాడో మనము తేటగా చూస్తున్నాము. పడమటికి తూర్పు ఎంత దూరమో ఆయన వారి అతిక్రమములను వారికి అంత దూరపరచి యున్నాడు. కీర్తన 103:12. వారి పాపములన్నిటిని సముద్రపు అగాధములలో ఆయన పడవేయును. మీకా 7:18-19. మబ్బు తొలగునట్లుగా ఆయన వారి పాపములను తుడిచి వేయుచున్నాడు. ఆయన తన ప్రేమచేత వారి పాపములన్నిటిని తన వీపు వెనుకతట్టు పారవేయును. యెషయా 38:17.

క్రీస్తు మనలను ప్రస్తుతపు దుష్టకాలములో నుండి విమోచింపవలెనని మన పాపముల నిమిత్తము తన్ను తాను అప్పగించుకొనెను. గలతీ 1:4. దేవుని మూలముగా పుట్టిన వానిని దుష్టుడు ముట్టడు. 1 యోహాను 5:19. విమోచింపబడిన వారినుండి, పరిశుద్ధుల నుండి పాపము దూరపర్చబడును. జయించువాడు స్వతంత్రించుకునే కొత్త ఆకాశము, కొత్త భూమిలో కొద్దిపాటి పాపపు మచ్చయైనను వుండదు. ప్రకటన 21:7; 22: 14-15. అచట నీతి నివసించును. 2 పేతురు 3:13.

**జాలై గనుక జవాబులు**

**అడ్డం :** 1.దురాశ 3.నామము 5.ఆది 6.మందు 7.నడత 8. తలచిరి 11. తుప్పు 13.మత్తుడు 14.పర్వతము 15.ఆరాము 17.చిన్నమందా 18.సాక్షము 20.రాకడ 21.నోవహు

**నిలువు :** 1.దుర్గతి 2.శక్తిమంతుడు 3.నాశన 4.ముడత 5.ఆశించి 9.లయము 10.రిక్తునిగా 12.గర్వము 13. మలిచిన 14.పరాక్రమము 15.ఆదాము 16.జామున 18.సాహస 19.కోరహు 20.రాత్రి 21.బట్ట

# చాలా బాగుంది! కన్నీరు కార్చకండి!!

ఆపరేషన్ రూంలోనుండి వచ్చే డాక్టర్‌ను చూచి ఆత్రంగా "డాక్టర్, నా ముద్దుల కొడుకు ఎలా ఉన్నాడు? వాడు బాగవుతాడు కదూ? నేనెప్పుడు వాణ్ని చూడొచ్చు?" ప్రశ్నల వర్షం-

"అయామ్ సారీ మేడమ్, మేం చేయం గలిగిందంతా చేశాం, కాని ప్రయోజనం లేకపోయింది." విషణ్ణ వదనంతో డాక్టరు గారు జవాబిచ్చారు.

"ఆc, డాక్టరు గారూ, మీరు... మీరు చెప్పేది..... అయ్యో నా కుమారుడు.... అస్సలు చిన్న పిల్లలకు కేన్సరు ఎందుకు వస్తుంది? చిన్నపిల్లలంటే కూడా దేవుడికి దయలేదా? అస్సలు దేవుడా, నా కొడుకు అవసరతలో ఉన్నపుడు దేవుడా, నీవెక్కడున్నావయ్యా?!!" గుండె బ్రద్దలయ్యేలా ఏడుస్తోంది తల్లి.

ఆమెను సముదాయిస్తూ.. "అమ్మా, ఊరుకోండి... ఇలాంటి సమయంలో మీరు ధైర్యంగా ఉండాలి. చివరిసారిగా మీ కొడుకును మీరు చూసుకోవచ్చు, మీకు సాయంగా నర్సు ఒకరు ఉంటారు, ఆ తరువాత యూనివర్సిటీకి తీసుకవెడతారు" అన్నాడు.

"నాతో పాటు కొంచెం సేపు ఉండమ్మా" అంటూ నర్సుకు చెబుతూ, కొడుకు వైపు అలా చూస్తూ ఉండిపోయింది. బంగారు రంగులో ఉండి, ఉంగరాలు, ఉంగరాలుగా ఉంటే కొడుకు జుట్టును తన చేతి వేళ్లతో నిమురుతూ ఉండిపోయింది. "అమ్మా, ఆ వెంట్రుకలు కొన్ని కత్తిరించి మీకివ్వమంటారా?" అడిగింది నర్సు. అలాగే అన్నట్టు తల వూపింది. కొంత జుట్టును కత్తిరించి ఓ పాస్టిక్ బ్యాగ్‌లో పెట్టి ఇచ్చింది నర్సు.
"తన శరీరాన్ని యూనివర్సిటీలో విద్యార్థుల ప్రాక్టికల్ చదువులకోసం దానం చేయాలనే ఆలోచన జిమ్మీదే. తనన్నాడు- తన శరీరం మరొకరికి ఏదైనా అవసర పడొచ్చు. నేను మొదట వద్దన్నాను గాని, 'అమ్మా, నేను చనిపోయాక నా శరీరం ఎందుకూ పనికి రాదు, కాని నాలాంటి మరో చిన్న పిల్లాడికి ఓ రోజైనా బ్రతికే అవకాశం రావచ్చు' అంటూ... ' నా కొడుకుది బంగారంలాంటి హృదయమమ్మా. ఎప్పుడూ ఇతరులకు ఏ విధంగా సాయపడదామా అనే వాడి ఆలోచన అంతా.. తనకు చేతనయినంత మట్టుకు ఇతరులకు సహాయం చేయాలని ఆశించేవాడు.'

ఆరు నెలలు ఆ హాస్పటల్‌లో గడిపిన ఆ తల్లి, చిన్న పిల్లల మెర్సి హాస్పటల్ నుండి మెల్లిగా నడుస్తూ ఇంటికి బయలు దేరింది. కారులో తన సీటు ప్రక్కనే కొడుకుకు చెందిన సమానులన్నీ సర్దుకుంది. ఇంటికి వెళ్లడం చాలా బాధగా అనిపించింది. కాళీగా ఉన్న ఇంటిలోకి ప్రవేశించటం ఇంకా బాధ అనిపించింది. తన కొడుకు సామానులు, తల వెంట్రుకలు అన్నీ జిమ్మీ రూంలోనికి తీసుకెళ్లి అన్నీ వాటి వాటి స్థానంలో సర్దింది. తన పడకకు అడ్డంగా తలగడ దిండును హత్తుకుని ఏడుస్తూనే నిద్రలోనికి వెళ్లిపోయింది. దాదాపుగా మధ్యరాత్రి సమయంలో మెళుకువ వచ్చింది. తన పడకకు ప్రక్కనే మడత పెట్టి ఉన్న ఉత్తరం ఒకటి కనిపించింది. ఆ ఉత్తరంలో ఇలా ఉంది -





ప్రియమైన అమ్మకు, నేను లేనందుకు నీకు చాలా దిగులుగా ఉందని నాకు తెలుసు, కాని అమ్మా నేనెప్పుడు నిన్ను మరచిపోతానని అనుకోవద్దు. అమ్మా! నీవంటే నాకెంతో ప్రేమ, నేను నీ చుట్టూ తిరుగుతూ అమ్మా, నీవంటే నా కెంతో ప్రేమ అని చెప్పే వీలులేనంత మాత్రాన నిన్ను మరచిపోలేనమ్మా. నేను నిన్నెప్పుడూ ప్రేమిస్తూ ఉంటాను. గతంలోకంటే మరెక్కువగా నిన్ను ప్రేమిస్తున్నానమ్మా. ఒకానొకరోజు మనం మరలా కలుసుకుంటాము. అమ్మా, అప్పటివరకూ నా లాంటి చిన్న అబ్బాయిని ఎవర్నైనా దత్తతు తీసుకోమ్మా. ఆ అబ్బాయి నా రూంలో ఉండొచ్చు, నా ఆట బొమ్మలు, నా సామానులన్నీ వాడుకోవచ్చు. ఒక వేళ నీవు ఓ అమ్మాయిని దత్తు తీసుకోవాలంటే అలా అయినా పరవాలేదు. అయితే మగ పిల్లల ఆటబొమ్మలు ఆడపిల్లలు నచ్చకపోవచ్చు, ఆడ పిల్లలకు నచ్చే బొమ్మలన్నీ మరలా నీవు కొనాల్సి వస్తుంది. అమ్మా, నన్ను గురించి ఆలోచిస్తూ దిగులుగా ఉండకమ్మా. అమ్మా, ఇక్కడ పరలోకంలో ఎంత బాగుందో తెలుసా? ఇక్కడకు రాగానే తాతయ్యా మామ్మ నన్ను కలిసారు, చాలా స్థలాలు చూపించారు. అమ్మా, దేవదూతలు ఎంత మంచి వారో తెలుసా? చాలా బాగుంటారమ్మా. వాళ్లు ఎగురుతూ ఉంటే చూడ్డానికి చాలా ముచ్చటగా ఉంటుంది. అమ్మా, నీకు మరో గొప్ప విశేషం చెప్పనా? నేను యేసయ్యను చూచాను. యేసయ్య బొమ్మల్లో, చిత్రాల్లో ఉన్నట్టు లేనే లేడు, అయితే ఆయన్ను చూడగానే ఆయనే యేసయ్య అని నాకు తెలిసిపోయింది. దేవుణ్ని చూడ్డానికి యేసయ్య నన్ను తీసుకెళ్లాడు. అమ్మా, నీకు మరో విషయం తెలుసా? నేను దేవుడి ఒడిలో కూచున్నాను, చాలా సేపు మాట్లాడాను. నేనో ప్రత్యేకమైన వ్యక్తిని అన్నట్లు నాతో దేవుడు మాట్లాడాడు. అప్పుడే నేనన్నాను, దేవా, మా అమ్మకు నేనో ఉత్తరం రాయాలి అని, అది సాధ్యం కాదేమో అని అనుకున్నాను. అయితే ఏం జరిగిందో తెలుసా అమ్మా. దేవుడు నాకో కాగితాన్ని తాను స్వయంగా రాసే పెన్నును నా కిచ్చాడు. గాబ్రియేలు అనే దేవదూత ఈ ఉత్తరం నీకు అందేట్టు చూస్తాడు అనుకుంటా. 'నాకు అవసరం అయినప్పుడు దేవుడెక్కడ ఉన్నాడు?' అని నీవు ఒక ప్రశ్న అడిగావు, దానికి సమాధానం రాయమని దేవుడు చెప్పాడు. " దేవుడన్నాడు, తన కుమారుడైన యేసయ్య సిలువలో ఉన్న దగ్గరే నా కోసం దేవుడు ఉన్నాడు. తన పిల్లలతో ఎల్లప్పుడూ ఉన్నట్టే ఆయన అక్కడే ఉన్నాడు." అమ్మా నీకో విషయం తెలుసా? ఈ ఉత్తరం నీవు తప్ప మరెవరూ చదువలేరు, మిగతా వారికి ఇది ఒక తెల్ల కాగితంలా కనిపిస్తుంది. చాలా చిత్రంగా ఉంది కదూ? అమ్మా, నేను దేవుని పెన్‌ను దేవుడికివ్వాలి కదూ, దేవుడు చాలా మంది పేర్లు జీవగ్రంథంలో రాయాలి కదా! ఈ రోజు రాత్రి యేసయ్యతో బల్ల దగ్గర భోజనం చేస్తాను. అబ్బా, ఇక్కడ భోజనం ఎంత బాగుంటుందో!
అమ్మా, నీకు చెప్పటం మరచిపోయాను, కాన్సరు బాధ ఇప్పుడు లేనే లేదు అదంతా పోయింది. ఆ బాధ భరించటం నా వల్ల కాలేదు, నేను బాధ పడటం దేవుడు కూడా చూడలేక పోయాడు. అప్పుడే దేవదూతను పంపి నన్ను ఇక్కడకు తీసుక రమ్మన్నాడు. నేను ప్రత్యేకంగా ఇక్కడ పుట్టానట. ఎంత అద్భుతమో చూడు! ఉంటానమ్మా!
ప్రేమతో దేవుని వద్ద నుండి





# ప్రార్థన వేదిక

1. వి. సంతోషమ్మ- రెంటచింతల
కోడలి ఉద్యోగం కోసం
2. వి. రాహుల్ కుమార్- దుగ్గిరాల
ఉద్యోగం కోసం
3. యం. సామ్యేల్- ఒంగోలు
శారాకు సంతానం కొరకు
4. పి. రామసుందరి- నెల్లూరుజిల్లా
కుమారుని చదువు కొరకు
5. యి.జి.మణి- అనపర్తి
ఇద్దరి కుమారుల స్థల సమస్య కోసం
6. బి.పి.సామ్యుల్- కర్నూలు
కుటుంబ ఆదరణ కోసం
7. యల్. యేసురత్నం- జమ్మలమడుగు
కుమార్తెల చదువుల కోసం
8. ప్రమీలదేవి- గుడూరు
సామ్యుల్ కుటుంబము కోసం
9. డి. కాంతమ్మ- బోమ్మూరు
జాన్సన్ కోసం
10. వి. లిల్లీగ్రేస్- యిరగవరం
నా కుడిచెయ్యి స్వస్థత కోసం
11. జి.పి.యల్.కుమారి- కొరుకొండ
కోడలికి సంతానము,ఋణబాధల కోసం
12. మరియమ్మ- యలమంచిలి
అవినాష్. ఆశిష్‌ల ఆరోగ్యంల కోసం
13. టి. మోహన్‌రావు- గాజవెల్
కుటుంబ ఆరోగ్యం కోసం
14. విమల ఆనందము- సికింద్రాబాద్
నా ఆరోగ్యం కోసం
15. పి.జైనమ్మ- తానా
ఇద్దరి కుమారుల చదువుల కోసం
16. ఆర్. చంటిబాబు- విశాఖపట్నం
కుటుంబ అవసరతల కోసం
17. డి. సరస్వతిభాయి- విశాఖపట్నం
ఏంజల్ డేవిడ్ ఉద్యోగం కోసం
18. సిహెచ్. రాజేశ్వరి- కాటెవరం
కుటుంబ ఆదరణ కోసం
19. అరుణ- నాగులపురం
నా ఆరోగ్యం, ఆకాష్ ఆరోగ్యంల కోసం
20. ఆర్. జయమ్మలాబాను- గుంతకల్
భర్త ఆరోగ్యం కోసం
21. ఎస్. శేఖర్- బనగానపల్లి
తలనోప్పి నుండి స్వస్థత కోసం
22. కె. నాగమ్మ- కర్నూలు
అనురాగ్ మారుమనస్సు కోసం
23. కె. అరుణ- హైదారబాద్
కుటుంబ సమస్యల కోసం
24. డి. అశోక్- నిజమాబాద్
సబ్ఎడిటర్ ఉద్యోగం కోసం
25. జె. పింకిపాప- మహబూబ్‌నగర్
నా ఆరోగ్యం, చదువు కోసం
26. జి.యం. సోఫియా- యర్రగడ్డ
భార్యభర్తలిరువురి ఆరోగ్యంల కోసం
27. యల్. కన్నమ్మ- రణస్థలం
ఆర్థిక అవసరతల కోసం
28 జి.ఐ.తారాదేవి- విశాఖపట్నం
నా ఆరోగ్యం, కుటుంబసభ్యుల రక్షణ కోసం
29. యం. చంద్రశేఖర్- కడప
పిల్లల చదువుల కోసం
30. బి. పరంజ్యోతి- అనంతపురం
ప్రమోద్, వినీల్‌ల కోసం





## ఆగస్టు గళ్ల నుడి కట్టు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | | 2 | ✻ | 3 | ✻ | 4 | | 5 |
| | ✻ | ✻ | 6 | | | | ✻ | ✻ | |
| 7 | | | | ✻ | | ✻ | 8 | | |
| | ✻ | ✻ | ✻ | ✻ | 9 | 10 | | ✻ | ✻ |
| ✻ | 11 | 12 | | ✻ | ✻ | | ✻ | 13 | 14 |
| ✻ | ✻ | | ✻ | 15 | | | ✻ | ✻ | |
| 16 | 17 | | ✻ | | ✻ | ✻ | ✻ | 18 | |
| ✻ | | ✻ | 19 | | | ✻ | 20 | ✻ | |
| 21 | | | ✻ | | ✻ | ✻ | 22 | | |
| ✻ | | ✻ | ✻ | ✻ | 23 | | | ✻ | ✻ |

**సూచనలు:**

1. స్పందనలో ప్రింట్ చేసిన గ.ను.క. లోనే పంపాలి. వేరుగా పంపినవి స్వీకరింపబడవు.
2. పూర్తిచేసిన గ.ను.క ఆగస్టు 20 లోపు మాకందేటట్లు పంపాలి. **ఇతర రాష్ట్రాలనుండి పంపేవారు స్పందన మీకు అందిన వెంటనే గనుక పూర్తిచేసి పంపండి. ఆ తరువాతి నెలలోనయినా అన్నీ కరెక్టు రాసినవారి పేర్లు ప్రకటిస్తాము.**

పూర్తి చేసి పంపిన వారి పేరు:..........................................కోడ్ నెం:.........

**అడ్డం :**

1. సమ్మతింపకుండ ఇద్దరు కూడి నడుతురా? ఎరదొరకక సింహము - - - - గర్జించునా? (ఆమోసు)

4. వాకిండ్లకు పైగా మందిరమునకు..... వెలిగోడయు చుట్టు గోడయు - - - ప్రకారముకట్టబడియుండెను.(యెహె. 41)

6. నావంటి పట్టణము మరియెకటి లేదని - - - - ఉత్సాహపడుచు నిర్విచారముగ ఉండిన పట్టణము. (జెఫన్యా 2, 3 అధ్యాయాల్లో)

7. నీతిమంతుని ఇల్లు గొప్ప - - - - (సామెతలు)

8. యెహోవా అను నేనే వీటన్నిటిని - - - జేయువాడను (యెషయా 45)

9. నాటనుండి యొకడు ఇరువది - - -



కంకులు వేయగా పదికుప్పలంత ధాన్యమే తెలుచున్నది. హగ్గయి 2.డ

11. – – – మీద ఆనుకొని....

(పరమ గీతములు)

13. తెలుగు 'క్యశ్చన్' తిరగబడింది.

15. వారు అగ్నిని తప్పించుకొనినను – – – వారిని దహించును (యెహెజ్కేలు 15) రివర్స్

16. దేవుడు ఎంతగానో ప్రేమించినది.

18. తమ్ముడు కాదు. ప్రవక్తి పేరు కూడా.

19. – – –ల వలె వివేకులునై యుండుడి.

21. గాడిద బుద్ధి చెప్పిన ప్రవక్త.

22. యెహెవా ఆకాశమును గర్జన చేసెను.....నిప్పులును – – –. (కీర్తన)

23. – – – విభజించినవాడేడి? (యెషయా 63)

**నిలువు :**

1. పరలోకంలో లాజరుకు ధనవంతుని మధ్యలో ఉన్నది.

2. లో....ము...ధి

3. అది కారుద్రాక్షలు – – – – కు కారణమేమి?(యెషయ 5)

5. నీవుతోకగా ఉండవు, ఎలా ఉంటావు?

8. యోసేపుకు వచ్చింది.

10. – – – రాజా, ఆకాశమునుండి కలిగిన ఆ దర్శనమునకు నేను అవిధేయుడను కాలేదు. 'పౌలు'. (తిరగరాయండి)

12. – – – ము యెహోవాదే!

14. దావీదు అడిగిన వరము. యెహోవా – – – – – చూచుటకు ఆయన ఆలయములో ధ్యానించుటకు.....

15. యెరుషలేమునందు పాడైయున్న స్థలములారా, ఉత్సహించి – – – – సంగీత గానము చేయుడి. (యెషయా 52)

17. అలంకరించబడిన రాజును నీవు – – – – చూచెదవు (యెషయా)

20. – – – (చేదును) మధురముగా మార్చిన దేవుడు.


**జూలై నెల గ.ను.క ఆల్‌కరెక్టుగా జవాబులు వ్రాసిన వారిపేర్లు**

జి.రిబకమ్మ– కలశపాడు,సుంకిశాలజమీను– ఒంగోలు, ఆలూరి నవమ్మ– పొదిలి, కె.సైశీల్య, వై.ఎస్తేరమ్మ, వై.మాణిక్యం–కంచికచర్ల,యన్.మార్తమ్మ,శ్రీమతి కె. కనకమ్మ, బి.కెంపురత్నకుమారి, టి. దీనమ్మక్రిష్టొఫర్–హన్మకొండ, జంపా కోమలదేవి –విజయవాడ,హెచ్.ఫ్లొరెన్సమ్మ– చినదోర్నాల, బి.ఆనీమేరి–హైదారాబాద్, యం.సి. మనోహరమ్మ–అనంతపురం, ఆర్. జయమ్మలాబాను–గుంతకల్, కె. విమల–కొత్తవలస, వి.యల్. ప్రసూనాంబ రామకృష్ణ –గుంటుపల్లి, టి.సువర్ణ రాజరత్నం–కడప, శ్రీమతి బి. మాధవిఅశోక్–పర్చాల,బి. రెజీనా– నెల్లూరు, జి.పాల్–కలశపాడు,

***ఒక్క తప్పుతో వ్రాసినవారు:*** ఎ. మునిరాజు– కడప,పి.యస్. భాగ్యవతమ్మ– గిద్దలూరు, శ్రీమతి సుశీల వెంకటరత్నం– హన్మకొండ,యి. దీనమ్మ– ఖమ్మం,







Regd. No. VJ/057/2006-2008 RNI No. 321106/76
LICENCED TO POST WITHOUT PRE-PAYMENT
PMG/VJ/PWPP/9/2006-2008 dtd/8-3-2006 at Vijayawada-10


# ఈ తరంలో యేసు సాక్షులు

వివిధ వ్యక్తుల జీవితాలలోని ఆధ్యాత్మిక అనుభవాలు, రక్షణ, స్వస్థత, అద్భుతాల సాక్ష్యాలు, మా పాఠకులు ప్రతి ఒక్కరూ ఓ కాపీ తెప్పించుకోండి. చదవండి. మీ విశ్వాసాన్ని అభివృద్ధి పరుచుకోండి. ప్రభువును మహిమ పరచండి.




పేజీలు 247, వెల. 25/-
పేజీలు 133, వెల. 15/-

## శ్రీమతి గ్రేస్ విజయ గారి రచనలు, సేకరణలు - మీ ఆత్మలకు ఆశీర్వాదాలు కలిగించే ప్రచురణలు

ప్రతి ఒక్క విశ్వాసి కొన్ని కాపీలు తెప్పించుకుని యేసు ప్రభువును ఎరుగని మీ స్నేహితులకు, బంధువులకు కానుకగా ఇవ్వండి.

**స్పందన : పోస్టు బాక్స్ 415, దుర్గాగ్రహారం, విజయవాడ - 520 002.**


Regd. No. VJ/057/2006-2008 RNI No. 321106/76
LICENCED TO POST WITHOUT PRE-PAYMENT
PMG/VJ/PWPP/9/2006-2008 dtd/8-3-2006 at Vijayawada-10


"తండ్రి లేని వారి యెడల వాత్సల్యము చూపువాడవు నీవే". హోషేయ 14:3
"దిక్కులేని వారందరికి న్యాయము జరుగునట్లు న్యాయము జరుగునట్లు నీ నోరు తెరువుము". సామెతలు 31:9

# లిటిల్ ఏంజెల్స్ హోమ్ (అనాథ, పేద పిల్లల ఆశ్రమము)



శ్రేష్టమైన ఈ చిన్న పిల్లల పరిచర్యకోసం మీ వ్యక్తిగత, కుటుంబ, సంఘ ప్రార్థనలు కోరుతున్నాము. వీరి కోసం ప్రార్థించండి. ఒక బిడ్డను మీరు పోషించగలిగితే వారికయ్యే ఖర్చును ప్రతినెలా మీరు పంప వచ్చును. దయచేసి ప్రార్థించండి. దేవుడు మిమ్ములను ప్రేరేపిస్తే మీ సేవాకానుకలు పంపి సహకరించండి.

గమనిక :
చెక్కులు, డ్రాఫ్టులు పంపేవారు **SPANDANA** పేరు మీద పంపాలి. మీ విరాళము అందగానే మీకు ఉత్తరము వ్రాస్తాము. మీకు ఉత్తరం అందకపోతే మీరు పంపిన కానుక మాకు అందలేదని గుర్తించండి.



వివరాలకు :
**డా॥ దేవ**
**లిటిల్ ఏంజెల్స్ హోమ్**
పోస్టుబాక్స్: 415, విజయవాడ - 520 002.
ఫోన్ : (0866) 2539 547, 2539 549